# ధర్మఘంటి

జాతీయ తెలుగు దినపత్రిక

TELTEL/2012/47103

నల్లగొండ | సంపుటి : 12 | సంచిక : 147 | ఎడిటర్ : మేడే శాంతికుమార్ | బుధవారం 27 ఆగస్టు 2025 | పేజీలు : 8 | వెల : 1

**Circulated by:** Nalgonda, Hyderabad, Warangal, Ranga Reddy, Medak, Khammam, Adilabad, Nizamabad, Mahabub Nagar, Karimnagar


### దూకుడు పెంచిన యాపిల్ కంపెనీ

ఇండియాలో యాపిల్ ఫోన్ల తయారీని నిలిపివేయాలని ఒక వైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఆ కంపెనీకి ఒత్తిడి వస్తున్నా.. యాపిల్ కంపెనీ మాత్రం భారత్‌లో తన కార్యకలాపాలను మరింత దూకుడుగా విస్తరిస్తోంది. తాజాగా మన దేశంలో నాలుగో స్టోర్‌ను ప్రారంభించనున్నట్లు యాపిల్ కంపెనీ తెలిపింది.

### ట్రంప్ అదనపు సుంకాల ఎఫెక్ట్.. భారీ నష్టాల్లో సూచీలు

దేశీయ మార్కెట్లు భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. అమెరికా విధించిన అదనపు సుంకాల విషయంలో ఎలాంటి మినహాయింపు లేకపోవడం మన సూచీలపై ప్రభావం చూపిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు నష్టాలకు కారణమవుతు న్నాయి. ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 600 పాయింట్లు నష్టపోయి 81,036 వద్ద ట్రేడవుతోంది.

# అదే కోటా... అదే తీర్మానం?



- మళ్లీ గవర్నర్ కోటాలోనే కోదండరాంకు ఎమ్మెల్సీ హోదా
- ఈ నెల 29న కేబినెట్ భేటీలోనా లేక
- సెప్టెంబర్ 17 తర్వాతి కేబినెట్‌లోనా?
- ఓయూ వేదికగా సీఎం వ్యాఖ్యల నేపథ్యంలో కోదండరాంకు ఎమ్మెల్సీ పదవిపై చర్చ

హైదరాబాద్

'మరో 15 రోజుల్లో కోదండరాంను ఎమ్మెల్సీని చేస్తా. ఎవరు ఆపుతారో చూస్తా'అంటూ ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతున్నాయి. కోదండరాంతోపాటు కాంగ్రెస్ నేత ఆమేర్ అలీఖాన్‌ల శాసనమండలి సభ్యత్వాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో సీఎం చెప్పినట్లు మళ్లీ కోదండరాంను ఎలా ఎమ్మెల్సీ చేస్తారనే ప్రశ్న తలెత్తుతోంది. అయితే మళ్లీ గవర్నర్ కోటాలో, రాష్ట్ర మంత్రివర్గ తీర్మానంతోనే ఆయన్ను మరోసారి ఎమ్మెల్సీ చేయాలని సీఎం నిర్ణయం తీసుకున్నారని.. అందుకే ఆయనకు పదవిపై ఘంటాపథంగా మాట్లాడారని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమితులైన - మిగతా3లో



### వరద ఉగ్రరూపం.. కొట్టుకుపోయిన హైవే

- హిమాచల్ ప్రదేశ్‌లో తీవ్ర స్థాయి వర్షాలు విరిగిపడ్డ కొండచరియలు
- భారీ వరదల వల్ల దెబ్బతిన్న కిరాట్పూర్-మనాలీ జాతీయ హైవే
- మండీ, మనాలీ లో పూర్తిగా స్తంభించిపోయిన ట్రాఫిక్

### దొంగ ఓట్లను తొలగించి అసెంబ్లీ ఎన్నికలకు

# వెళదామా?

- ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా
- కాంగ్రెసోళ్లు కన్పిస్తే రాళ్లతో కొట్టేంత కోపంతో ప్రజలున్నారు
- ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తున్న పార్టీ కాంగ్రెస్
- 20 నెలల పాలనలో పంచాయతీలకు పైసలియ్యని ఏకైక పార్టీ కాంగ్రెస్సే
- పంచాయతీలకు నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమేకేంద్ర నిధుల కోసమే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలనుకుంటున్నారు



హైదరాబాద్

దొంగ ఓట్లతో బీజేపీ నేతలు గెలిచారంటూ పీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన ఆరోపణలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. "అధికారంలోకి ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కాబట్టి వెంటనే దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టండి. ఆ దొంగ ఓట్లను తొలగించాలని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయండి. ఆ తరువాత అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికల్లో వెళ్లండి. ఒకవేళ కాంగ్రెస్ గెలిస్తే - మిగతా3లో

### బిహార్ 'ఓట్ల చోరీ' విమర్శలు.. ప్రజాభిప్రాయం కోరనున్న ఈసీ




- ప్రజల ఓట్లను దొంగిలించే ప్రయత్నాలు చేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపణలు
- ఓటర్ల జాబితా సవరణపై ప్రజలు ఏమనుకుంటున్నారనే విషయాన్ని స్వయంగా తెలుసుకోవడానికి ఎన్నికల కమిషన్ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడి

### తెలంగాణ అసెంబ్లీ స్పెషల్ సెషన్‌కు ముహూర్తం ఖరారు

- ఈ నెల 29న తెలంగాణ కేబినెట్ భేటీలో స్పెషల్ సెషన్‌కు సంబంధించిన ఎజెండా ఖరారు
- మూడు లేదంటే ఐదు రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది.
- కాళేశ్వరం కమిటీ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికతో పాటు బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించే యోచనలో ప్రభుత్వం





### గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుంది
- బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చు
- బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ



### కొత్త చట్టం అధికారపార్టీకి చుట్టమైతే?

- ప్రత్యేకించి కేంద్రంలో పూర్తి మెజార్టీ లేని నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహారు ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌లను కట్టడి చేయడానికి కూడా దీన్ని వాడవచ్చని కాంగ్రెస్ వ్యాఖ్యా
- బీజేపీయేతర పక్షాలు ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తప్పించి ప్రభుత్వాలను అస్థిర పరచడానికి ఇది ఒక ఆయుధం అవుతుందన్న సందేహాన్ని పలువురు వ్యక్తం
- ఈ బిల్లుపై టీడీపీ, జేడీ(యూ)లు కూడా మథన పడుతున్నట్లుగా కనిపిస్తుంది.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసం

# కసరత్తు



- స్థానిక సంస్థల ఎన్నికల వేళ.. నోటిఫికేషన్ విడుదల చేసిన ఎన్నికల కమిషన్
- గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల
- గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల
- ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం

హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం తన కసరత్తును రాష్ట్ర ఎన్నికల సంఘం ముమ్మరం చేసింది. అందులో భాగంగా మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం పోలింగ్ కేంద్రాలు, తుది ఓటర్ల జాబితా విడుదలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ క్రమంలో నోటిఫై చేయబడిన అన్ని గ్రామ పంచాయతీల్లోని ఫోటో ఓటర్ల జాబితాను తయారు చేసి ప్రచురించాలని పంచాయతీ అధికారులను రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. గ్రామ పంచాయతీల ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ కోసం షెడ్యూల్ సైతం విడుదల చేసింది. అయితే ఆగస్టు 28వ తేదీ లోపు గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ చేసి గ్రామ పంచాయతీ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వార్డుల వారీగా ఓటర్ల జాబితాలను ప్రదర్శించాలని జారీ చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. ఇక ఆ మరునాడే.. అంటే ఆగస్టు 29వ తేదీన ఎంపీడీవోల ద్వారా మండల స్థాయిలో - మిగతా3లో



పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
ఏజెంట్లకు,
శ్రేయోభిలాషులకు
**వినాయక చవితి శుభాకాంక్షలు**

నేడు వినాయక చవితి సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు. కావున రేపు (గురువారం) పత్రిక వెలువడదు. పునర్దర్శనం శుక్రవారం.



### బీహార్ ఎన్నికలకు ముందే కొత్త అధ్యక్షుడి ఎంపికకు బీజేపీ సన్నాహాలు

- బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ ప్రకటనకు ముందే నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవాలని యోచిస్తోంది
- త్వరలో అధికారికంగా ఈ నిర్ణయం వెలువడే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు
- ఈసారి పార్టీ జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఇటీవల వార్తలు
- అందులో ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఏపీ బీజేపీ ఎంపీ పురందేశ్వరీతోపాటు పలువురి పేర్లు

## సంపాదకీయం

# ప్రపంచ రికార్డుల ప్రస్థానానికి ఆరంభం

1955 ఆగస్టు 27న బ్రిటన్‌లో వెలువడిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ తొలి సంచిక, మానవ చరిత్రలో ఒక కొత్త అధ్యాయం రాసింది. ఇప్పటి వరకు వ్యక్తుల వ్యక్తిగత కీర్తి, దేశాల ప్రత్యేకతలు, ప్రకృతి అద్భుతాలు విడివిడిగా పత్రికల్లో, పుస్తకాలలో నమోదు అయ్యేవి. కానీ వాటిని ఒకే చోట సమీకరించి, శాస్త్రీయంగా వర్గీకరించి, ప్రజలకు సులభంగా అందించే ప్రయత్నం ఇదే తొలిసారి. ఆ తొలి సంచికతోనే ఈ పుస్తకం ప్రపంచ వ్యాప్తంగా అపూర్వ ఆదరణ పొందింది. కాలక్రమేణా ఇది కేవలం ఒక పుస్తకమే కాకుండా, మానవ ప్రతిభ, కృషి, కల్పన, విచిత్రతలకు ప్రతిబింబంగా మారిన వేదికగా నిలిచింది. ఈ ఆలోచనకు బీజం 1951లో ఐర్లాండ్‌లో వేసిన ఒక వేట సంఘటన లో పడింది. గిన్నిస్ బ్రూవరీస్ మేనేజింగ్ డైరెక్టర్ సర్ హ్యూ బీవర్, తన మిత్రులతో కలిసి వేటలో పాల్గొన్నప్పుడు "యూరప్‌లో అత్యంత వేగంగా ఎగిరే పక్షి ఏది?" అన్న ప్రశ్నపై వాదన ప్రారంభమైంది. వారు అందుబాటులో ఉన్న పుస్తకాలు తిరగేసినా తగిన ఆధారాలతో కూడిన సమాధానం దొరకలేదు. ఈ సంఘటన బీవర్ మదిలో ఒక వినూత్న ఆలోచనకు దారితీసింది. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి ప్రశ్నలకు, వాదనలకు ముగింపు పలికి, సమగ్ర సమాచారం అందించే ఒక గ్రంథం అవసరమని ఆయన గ్రహించారు. తన ఆలోచనను ఆచరణలోకి తీసుకు వెళ్లేందుకు బీవర్ లండన్‌లో గణాంక సేకరణలో ఖ్యాతి పొందిన కవల సోదరులు నోరిస్ మెక్‌విర్టర్, రాస్ మెక్‌విర్టర్‌లను సంప్రదించాడు. వీరు అప్పటికి ఫాక్ట్ ఫైండర్స్ ఏజెన్సీ పేరిట సమాచార సేకరణ సంస్థను నడుపు తున్నారు. గిన్నిస్ సంస్థ ఆర్థిక సహకారంతో ఈ సోదరులు విస్తృతంగా పరిశోధనలు చేసి, వివిధ రంగాల నుంచి రికార్డులను సేకరించారు. క్రీడలు, ప్రకృతి, శాస్త్రం, సాంకేతికం, మానవ ప్రతిభ, కళలు, వినోదం వంటి విభిన్న విభాగాల్లోని విశేషాలను గణాంకాలతో సమీకరించి, పుస్తక రూపంలో కూర్చారు. అనేక నెలల శ్రమతో సిద్ధమైన ఈ గ్రంథం 1955 ఆగస్టు 27న లండన్ ఫ్లీట్ స్ట్రీట్‌లో విడుదలైంది. 197 పేజీలతో వెలువడిన ఆ తొలి సంచిక అద్భుతమైన విజయాన్ని సాధించింది. విడుదలైన మొదటి రోజే అది ప్రజల దృష్టిని ఆకర్షించింది. నాలుగు నెలల వ్యవధిలోనే అది బ్రిటన్‌లో అత్యధికంగా అమ్ముడైన నాన్-ఫిక్షన్ పుస్తకంగా నిలిచింది. ఆ సంవత్సరం క్రిస్మస్ సీజన్ నాటికి దాదాపు ప్రతి ఇంటికి చేరేంతగా అది ప్రాచుర్యం పొందింది. ఆ తొలి సంచికలోనే అనేక ఆసక్తికరమైన రికార్డులు చోటు చేసుకున్నాయి. అమెరికాకు చెందిన రాబర్ట్ వాడ్లో 8 అడుగులు 11 అంగుళాల ఎత్తుతో అత్యంత పొడవైన మనిషిగా గుర్తింపు పొందాడు. భారత దేశానికి చెందిన గుల్మ్ మహమ్మద్ కేవలం 57 సెంటీమీటర్ల ఎత్తుతో అత్యంత చిన్న మనిషిగా నమోదు అయ్యాడు. బ్రిటన్‌లో నడిచిన "మల్లార్డ్" స్టీమ్ లోకోమోటివ్ గంటకు 126 మైళ్ళ వేగంతో ప్రపంచం లోనే వేగవంతమైన రైలు కీర్తి సాధించింది. కాలిఫోర్నియా లోని బ్రిసిల్ కోన్ పైన్ సుమారు 4,000 ఏళ్ల వయసుతో అత్యంత పాత వృక్షంగా నిలిచింది. ప్రపంచం లోనే ఎత్తైన భవనం న్యూయార్క్ లోని "ఎంపైర్ స్టేట్ బిల్డింగ్"గా పేర్కొనబడింది. ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా ముద్రించ బడిన పుస్తకంగా బైబిల్ నమోదు అయింది. ఇవన్నీ పాఠకులను ఆకర్షించడమే కాకుండా, భవిష్యత్తు సంచికల పునాది వేయించాయి. ఈ పుస్తకం వెలువడిన రెండవ సంవత్సరానికే, 1956లో అమెరికాలో ప్రత్యేక సంచిక విడుదలైంది. తర్వాత ఫ్రాన్స్, జర్మనీ, జపాన్ తదితర దేశాల్లోనూ అనువాదాలు వచ్చాయి. కేవలం పది సంవత్సరాల్లోనే 3.5 మిలియన్ కాపీలు అమ్ముడై, ఒక అద్భుత ప్రచురణా చరిత్రను సృష్టించింది. 1960ల నాటికి ప్రతి సంవత్సరం కొత్త సంచిక వెలువడుతూ తాజా రికార్డులను సేకరించడం ప్రారంభమైంది. కాలక్రమేణా రికార్డులను సేకరించడం, ధృవీకరించడం శాస్త్రీయ ప్రమాణాలతో కూడిన కఠిన ప్రక్రియగా మారింది. ఈ గ్రంథం ప్రభావం విశేషం. మానవులలోని పోటీ భావన, కృషి, విశ్వాసం, ప్రతిభను వెలికి తీసింది. అనేక మంది వ్యక్తులు, సంస్థలు గిన్నిస్ రికార్డుల్లో చోటు సంపాదించాలనే తపనతో కొత్త రికార్డులు సృష్టించేందుకు ప్రేరణ పొందారు. ఈ ప్రస్థానం కేవలం రికార్డుల సేకరణకే పరిమితం కాకుండా, మానవ సృజనాత్మకతకు, ధైర్యానికి, పట్టుదలకు వేదికగా నిలిచింది. నేడు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ పేరుతో ఈ పుస్తకం 100కుపైగా దేశాల్లో, 20కుపైగా భాషల్లో ప్రచురించ బడుతోంది. ప్రతి సంవత్సరం కొత్త సంచిక వెలువడుతూ లక్షలాది కాపీలు అమ్ముడవుతున్నాయి. పుస్తకం మాత్రమే కాదు, టెలివిజన్ కార్యక్రమాలు, వెబ్‌సైట్లు, సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా విశేష ఆదరణ పొందుతోంది. 1951లో ఒక వేట ప్రయాణంలో పుట్టిన చిన్న ఆలోచన, 1955లో పుస్తక రూపంలో ఆవిష్కృతమై, నేడు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మందిని ఆకర్షించే అంతర్జాతీయ వేదికగా మారింది. గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ పుస్తకం కేవలం గణాంకాల సంకలనం మాత్రమే కాదు, మానవ కల్పనాశక్తి, కృషి, ప్రతిభ, ధైర్యానికి ప్రతిబింబం. ఇది ప్రపంచ అద్భుతాలను ఒకే అద్దంలో చూపించే చరిత్రాత్మక గ్రంథంగా, నేటికీ అప్రతిహతమైన ఆదరణతో కొనసాగుతోంది.

## సామాజిక న్యాయ యాత్రలో

# కాంగ్రెస్ సాహస యత్నం

భారత దేశంలో రిజర్వేషన్ల వ్యవస్థ స్వాతంత్ర్యానంతరం సామాజిక న్యాయం సాధనకు ఒక ప్రధాన సాధనంగా నిలిచింది. ముఖ్యంగా సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో రాజ్యాంగం రిజర్వేషన్లను అనుమతించింది. తాజాగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న నిర్ణయం తీసుకోవడం రాజకీయంగా, సామాజికంగా ప్రాధాన్యమైనదిగా కనిపించినా, అది చట్టపర, న్యాయపర పరిమితుల కఠిన పరీక్షను తప్పనిసరిగా ఎదుర్కోవలసి ఉంటుంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15, 16 ప్రకారం విద్యా, ఉద్యోగ అవకాశాల్లో వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వవచ్చు. కానీ ఈ చర్యలు సమానత్వ హక్కును ఉల్లంఘించ రాదు. అందుకే సుప్రీంకోర్టు తీర్పులు అత్యంత ప్రాధాన్యంగా మారాయి. 1992లో ఇంద్ర సాహ్నీ కేసులో సుప్రీంకోర్టు రిజర్వేషన్లు మొత్తం 50 శాతం మించ కూడదని స్పష్టం చేసింది. రిజర్వేషన్లు శాశ్వత పరిష్కారం కాదని, తాత్కాలిక సహాయక చర్యలుగా మాత్రమే ఉండాలని తీర్పు చెప్పింది. తరువాత 2019లో కేంద్రం ఆర్థికంగా బలహీన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేసింది. కానీ 50 శాతం పరిమితి ఇప్పటికీ రాజ్యాంగ మౌలిక నిర్మాణంలో భాగమని కోర్టు పునరుద్ఘాటించింది. 2021లో మహారాష్ట్రలో మరాఠా వర్గానికి ప్రత్యేకంగా రిజర్వేషన్ కల్పించగా, మొత్తం రిజర్వేషన్లు 60 శాతం దాటాయి. దీనిని సుప్రీంకోర్టు రద్దు చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు స్వయంగా కుల గణన చేయలేవని, ఆ అధికారం కేంద్రమే కలిగినదని స్పష్టం చేసింది. ఈ తీర్పు తరువాత 50 శాతం పరిమితి మరింత బలమైన న్యాయపర అవరోధంగా నిలిచింది. రాష్ట్రాల అనుభవాలు కూడా దీనిని బలపరుస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రయత్నించినా, 50 శాతం పరిమితి కారణంగా కేంద్ర ఆమోదం లభించలేదు. ఆంధ్ర ప్రదేశ్‌లో కాపులను బీసీ జాబితాలో చేర్చాలని చేసిన ప్రయత్నం కూడా ఇదే కారణంతో అమలులోకి రాలేదని ఉదాహరణలు చూపుతున్నాయి. కేవలం రాష్ట్రం చట్టం చేస్తే సరిపోదుబీ కేంద్ర అనుమతి, రాజ్యాంగ సవరణ, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు తప్పనిసరిగా అనుసరించాలి. కాబట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలంటే మొదట రాష్ట్ర శాసనసభలో చట్టం ఆమోదం పొందాలి. ఆ తరువాత గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం అవసరం. ముఖ్యంగా 50 శాతం పరిమితిని



ఎత్తివేయాలంటే రాజ్యాంగ సవరణ తప్పనిసరి. ఆ సవరణ కూడా సుప్రీంకోర్టు పరీక్షను తప్పని సరిగా ఎదుర్కోవాలి. ఈ దిశగా కాంగ్రెస్ పార్టీ అనుభవజ్ఞులైన న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతుందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దీనివల్ల చట్టపరమైన ఆటంకాలను తగ్గించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేస్తున్నారు. సామాజిక వాస్తవాల పరంగా చూస్తే బీసీలు దేశ జనాభాలో అత్యధిక వర్గమని అనేక అధ్యయనాలు నిర్ధారించాయి. 2023లో బీహార్‌లో జరిగిన కుల గణనలో బీసీలు 63 శాతం ఉన్నారని వెల్లడైంది. దేశవ్యాప్తంగా కూడా బీసీలు జనాభాలో సగానికి మించిన వారని అంచనాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ పెంపు డిమాండ్ బలపడుతోంది. కానీ అది నేరుగా అమలు కావాలంటే కేంద్ర ఆధ్వర్యంలో కుల గణన జరగడం, బీసీల వెనుకబాటు తనాన్ని శాస్త్రీయ ఆధారాలతో నిరూపించడం, 50 శాతం పరిమితిని తొలగించేందుకు రాజ్యాంగ సవరణ చేయడం, అంతేకాదు రిజర్వేషన్లతో పాటు విద్య, ఉపాధి, ఆర్థిక వనరులలో బీసీలకు ప్రత్యేక పథకాలు రూపకల్పన చేయడం తప్పనిసరి. కాంగ్రెస్ పార్టీ నిర్ణయం రాజకీయంగా బీసీ ఓటు బ్యాంక్‌ను ఆకర్షించే వ్యూహంగా ఉన్నా, న్యాయపర పరిమితులను అధిగమించకుండా ఇది ఆచరణలోకి రావడం కష్టసాధ్యం. వాస్తవానికి బీసీల శక్తివంతీకరణకు చట్టపర, న్యాయబద్ధ చర్యలతో పాటు ఆర్థిక -విద్యా అవకాశాల విస్తరణే ప్రధాన మార్గం. కేవలం రిజర్వేషన్లే కాక సమగ్ర అభివృద్ధి చర్యల ద్వారానే నిజమైన సామాజిక సమానత్వం సాధ్యమవుతుంది. కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీ రిజర్వేషన్ల నిర్ణయం సామాజిక న్యాయం వైపు అడుగైనా, అది ఇంద్ర సాహ్నీ తీర్పు, మరాఠా కేసు తీర్పు, రాష్ట్రాల గత అనుభవాల వెలుగులో తప్పనిసరిగా కఠిన న్యాయపర పరీక్షను ఎదుర్కొంటుంది. చట్ట, న్యాయ పరిమితులలో ఉండకపోతే లక్ష్యం నెరవేరదు. కానీ కుల గణన, రాజ్యాంగ సవరణ, ప్రత్యేక అభివృద్ధి పథకాల సమన్వయం జరిగి న్యాయ నిపుణుల సూచనలతో ముందుకు సాగితేనే బీసీలకు వాస్తవ ప్రయోజనం కలుగుతుంది.

# సకల సంకట నివారకుడు వినాయకుడు

త్రిగుణాత్మకం స్వరూపుడు , త్రైమూర్త్య భావనతో విరాజిల్లుతున్న వినాయకుడు వైదిక కాలం నుండి భారతా వనిలో ఆది దైవ స్వరూపంగా ఉపాసించ బడుతున్నాడు . ప్రకృతిలో రజస్తమో గుణాది స్వరూపు డైన విఘ్నేశ్వరుని ' గుణేశుడు ' అని అభివర్ణించారు. కాలక్రమేణ గణేశుడు అయినాడు . గాణాపత్యం సంప్రదాయానుసారం గణము అనగా సత్య రజస్తమో గుణ సమ్మేళనం. ఈ త్రిగుణాధిపతి విఘ్నేశ్వరుడు పురాణేతిహాసాల బట్టి సకల దేవతా గణాలకు అధిపతి కనుక గణపతి సార్థక నామధేయం కలిగింది. లింగ పురాణం ప్రకారం బలగర్వితులైన రక్కసులు, స్వర్గ లోకాన్ని ఆక్రమించి, దేవతలను అష్ట కష్టా లకు గురి చేయగా వారు పరమ శివుని ప్రార్థించగా, ఆయన రాక్షస సంహారానికి గణపతిని సృష్టించి, రాక్షసులను సంహరించ మనగా , అందులో తన ప్రమేయం లేదని, ఆగ్రహించిన పార్వతి, పరమేశ్వరునిపై కోపాన్ని గణపతిపై ప్రదర్శించి, ఏనుగు తలతో , బాన కడుపు తో , వికార రూపుడై ఉండునటు శ పించగా, చింతా క్రాంతుడైన గణేశుని, శివు దూరడించి, సకల దేవత గణాధిపతిగా, సకల విఘ్న నివారణ దైవంగా అనుగ్రహించాడు. మరో కథనం ప్రకారం గజాసురుని సంహరించి, పరమేశ్వరుని అనుగ్రహం తో పార్వతి చేత పిండి బొమ్మగా చేయబడి, ప్రాణాలు కోల్పోయిన గణపతి, గణాసురుని తలతో పునరుజ్జీవితు డైనట్లు ప్రచారంలో ఉంది. పార్వతీ పరమేశ్వరులు విహరిస్తూ కొలనులో ఉండగా, గజదంపతుల శృంగారాన్ని చూచి మైమరచి, తామూ అదే రూపాలతో క్రీడించగా గజముఖుడైన గణపతి ఆవిర్భవించినట్లు ఐతిహ్యం. గణపతి, పరమేశ్వరునికి తనయుడే కాకుండా విష్ణు రూపుడు కూడా. " శుక్లాం బరధరం విష్ణుం, శశివర్ణం" అన్న ప్రస్తుతి నిరంతరం పఠితమే. పృధ్వీతత్వం ప్రధానంగా కలవారు పరమేశ్వరుని, జలతత్వం కలవాడు గణపతిని, తేజస్తత్వం కలవారు దుర్గా మాతను, వాయుతత్వం కలవారు సూర్యుని, ఆకాశ తత్వం కలవారు విష్ణువు ను ప్రార్థిస్తు ఉండగా , కేవలం ఒక దేవతా మూర్తి కి ఏ శుభకార్యంలో నైనా, తొలి పూజ గావించడం పాంచభౌతిక శరీరధారు లైన మానవులు ఆచరించే సంప్రదాయం, ప్రత్యేకం. సకల దేవతా మూర్తి యైన గణేశుని శుభకార్యాలో తొలి పూజార్హుని చేయడం సనాతన ఆచారం. భాద్రపద శుక్లపక్ష చవితి నాడు గజాసుర సంహారం చేసినందున ఆనాటి నుండే గజానన పూజ ప్రారంభ మైనట్లు కథనం. భాద్రపద శుద్ధ చవితినాడు గణా అధిపతియైన విఘ్నేశ్వరునికి యథా విధిగా ఏకవింశతి పత్రాలతో అర్చించి, తరించడం భారతా వనిలో తరతరాలుగా కొనసాగుతున్న సంస్కృతికి ప్రతీక. వినాయక చవితి జాతీయ సమైక్య పర్వదినంగా లో కమాన్య తిలక్ లాంటి నాయకులు నిర్వహించారు. భారత దేశంలోనే కాక , విదేశాలలోనూ వినాయకుని ఆరాధన ఉంది. 13 వ శతాబ్ది నాటి గణపతి విగ్రహం కిరీటా లంకృతునిగా జావాలో లభించింది. సంయాములో లభించిన విఘ్నేశ్వరుడు కూర్మ వాహనుడు. ఒక చేతిలో చింతామణిని ధరించి ఉండడం ఈ విగ్రహ ప్రత్యేకత. ఈ బొమ్మ ఉన్న వ్రాతప్రతి హనో యు లభించింది. జపాన్ సుమో యోధులు కుస్తీ భోజులో ఉన్న గణపతి ద్వయ విగ్రహం లభించింది. క్రీ.శ, 14వ శతాబ్దికి చెందిన గణపతి



విగ్రహం కంబోడియాలో లభించగా, విద్యా ప్రదాతగా కొలిచే ఈ గణపతి చేతులలో పుస్తకం, గంటంగా ఉపయోగించే దంతం ఉన్నాయి. చైనా , జపాన్ లో లభ్యం కాబడిన గణేశ గ్రహాలు ఒక చేతిలో గొడలి, మరో చేతిలో కేరెట్ పటుకుని ఉండగా , వీటిని గర్భధాతు గణపతు లంటారు. శక్తితో కూడిన హేరంబ గణపతి విగ్రహం టిబెట్ లో లభ్యమైంది. హేరంబ గణపతి పంచభూతాల తత్వాన్ని సూచించే రూపంలో సింహాసనాసీనుడైన, నృసింహ గణపతి తత్వాల మేళవింపుగా అనాది కాలం నుండి పూజార్హమై ఉంది. ధన్వంతరిగా లంబోదరుడు ఉదర సంబంధ వ్యాధులను నయం చేసే దేవతగా కొలువ బడుతున్నాడు. అష్ట వినాయకులుగా ప్రసిద్ధి పొందిన దేవతా రూపాలు మహారాష్ట్రలో నెలకొని ఉన్నాయి. వికటరాజ రూపంలో మోరేగావ్లో మయూరేశ్వరునిగా, పాలి గణపతి రూపంలో భల్లారే శ్వర్ లో లంబో దరునిగా , మాత్ లో వరద వినాయకునిగా, మహోదర రూపంలో ఓజార్ లో, విఘ్నేశ్వరుని గా విఘ్నరాజ రూపంలో లెన్యాద్రిలో , గిరిజాత్మజ రూపంలో ధూమ్రవర్ణునిగా, తేవూర్లో చింతా మణి రూపంలో వక్ర దంతునిగా , సిద్దిటేక్ లో సిద్ది వినాయక రూపంలో సిద్దేశ్వర స్వామిగా , రంజన్ గావ్లో మహా గణపతి రూపంలో గజాననునికి మహారాష్ట్ర గణపతి ఆరాధన భూమిగా నిలచి ఉంది.

# కొత్త చట్టం అధికారపార్టీకి చుట్టమైతే?



నాగుపామును ఆడించే మంత్రగాడు అదే పాము కాటుకు గురయ్యాడని సామెత. మన రాజకీయ నేతలు చేసే కొన్ని విన్యాసాలు భవిష్యత్తులో వారికే తలనొప్పిగా మారతాయన్నది వారు విస్మరిస్తుంటారు. తాజాగా కేంద్రం తీసుకు వస్తున్న చట్టం కూడా అదే తరహాలో ఉందా అనిపిస్తోంది. వినడానికి మాత్రం ఇది బాగుందే అనిపించవచ్చు. కాని పరిశీలిస్తే ఇందులో ఏదో మతలబు ఉందన్న సంగతి అర్థమవుతుంది. ప్రధాని లేదా ముఖ్యమంత్రి, లేదా మంత్రులు ఎవరైనా ముప్పై రోజులు జైలులో ఉండవలసి వస్తే వారి పదవి ఆటోమాటిక్‌గా పోయే విధంగా కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం చట్టం తీసుకువస్తోంది. ఈ చట్టాన్ని సడన్‌గా ఎందుకు తీసుకు వస్తున్నారన్న దానిపై రకరకాల అభిప్రాయాలు ఉన్నాయి. బీజేపీయేతర పక్షాలు ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తప్పించి ప్రభుత్వాలను అస్థిర పరచడానికి ఇది ఒక ఆయుధం అవుతుందన్న సందేహాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు. తమ మిత్రపక్షాలలో ఎవరైనా తోక ఝూడిస్తున్నారన్న అనుమానం వచ్చినా వారిపై కూడా ఈ అస్త్రం ప్రయోగించవచ్చన్న అభిప్రాయాన్ని విపక్షాలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రత్యేకించి కేంద్రంలో పూర్తి మెజార్టీ లేని నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, బీహారు ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌లను కట్టడి చేయడానికి కూడా దీన్ని వాడవచ్చని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఈ బిల్లుపై టీడీపీ, జేడీ(యూ)లు కూడా మథన పడుతున్నట్లుగా కనిపిస్తుంది. ఈ చట్టాన్ని కేంద్రం చిత్తశుద్ధితోనే చేస్తుంటే ఎవరికి అభ్యంతరం ఉండదు. కాని మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటీవలికాలంలో పెడదోరణులు ప్రబలిపోయాయి. తమ ప్రత్యర్థులను ఎలాగైనా అణచివేయాలని, తద్వారా శాశ్వతంగా తామే అధికారంలో ఉండాలన్న తాపత్రాయం మన నాయకులలో అధికంగా కనిపిస్తోంది. ప్రజాస్వామ్య యుతంగా ఎంతకాలం పాలనలో ఉన్నా ఫర్వాలేదు. అలా కాకుండా నియంతృత్వ ధోరణిలో వ్యవహరిస్తుండడమే ఇబ్బందిగా మారుతోంది. గతంలో యూపీఏ ప్రభుత్వ హయాంలో న్యాయస్థానం ఒక తీర్పు ఇచ్చింది. ఎవరైనా ప్రజాప్రతినిధి రెండేళ్ల జైలు శిక్షకు గురైతే వెంటనే అతను పదవికి అనర్హుడవుతాయన్నది దాని సారాంశం. దానివల్ల అనర్థాలు రావచ్చని తలంచిన మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఆ తీర్పును రివర్స్ చేస్తూ ఒక ఆర్డినెన్స్ తీసుకు వచ్చింది. కానీ అప్పట్లో రాహుల్ గాంధీ అవగాహనా రాహిత్యంతో ఆ ఆర్డినెన్స్ కాపీని బహిరంగంగానే చించివేశారు. ఒక రకంగా ఇది తన ప్రభుత్వాన్ని తానే అవమానించుకున్నట్లు కాదా! పైగా ఆనాటి ప్రదాని మన్మోహన్ సింగ్ పై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవు. అలాంటి వ్యక్తి నేతృత్వంలో వచ్చిన ఆ ఆర్డినెన్స్ పూర్వాపరాలు ఆలోచించకుండా అనుచితంగా ప్రవర్తించడంతో ఆ తీర్పు అమలులోనే ఉంది. దాని ఫలితంగా కొందరు తమ పదవులు కోల్పోయారు. ఉదాహరణకు లాలూ ప్రసాద్ యాదవ్‌కు శిక్ష పడడంతో రాజ్యసభ సభ పదవి పోయింది. ఆ తర్వాత కాలంలో రాహుల్ గాంధీనే ఒక కేసులో రెండేళ్లకు పైగా శిక్షకు గురి కావడం, ఆ తర్వాత ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దు కావడం జరిగిపోయింది. తదుపరి ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లి పునరుద్దరించుకోగలిగారు. అది వేరే సంగతి. రాహుల్ ఈ ఉదంతంలో తాను చేసిన తప్పుకు తానే బలైనట్లే కదా! ఇప్పుడు బీజేపీ కూడా అదే తరహా ప్రయోగం చేస్తోందా? ఒకవేళ వేరే ప్రభుత్వం కేంద్రంలో వస్తే ,అప్పుడు ఇదే చట్టం బీజేపీ ప్రభుత్వాల మెడకు కూడా చుట్టుకునే అవకాశం ఉంటుంది. ఎందుకంటే ఎవరు అధికారంలో ఉంటే వారు సీబీఐ, ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారన్నది వాస్తవం. ప్రధాని నరేంద్ర మోడీ ఒక సభలో మాట్లాడుతూ నేరగాళ్లు జైలు నుంచి పరిపాలించాలా? అని ప్రశ్నించారు. కొంతకాలం క్రితం ఢిల్లీలో లిక్కర్ స్కామ్ అంటూ హడావుడి చేసి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను, కొందరు మంత్రులను అరెస్టు చేశారు. డిల్లీలో పోలీస్ వ్యవస్థ కేంద్రం చేతిలోనే ఉంటుందన్న సంగతి తెలిసిందే. కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేయకుండా జైలులో ఉంటూనే ప్రభుత్వ విషయాలపై ఆదేశాలు ఇస్తుండేవారు. అలాగే తమిళనాడుకు చెందిన ఒక మంత్రిని ఈడి అరెస్టు చేసింది. ఆయన కూడా పదవికి రాజీనామా చేయకుండా కేబినెట్‌లో కొనసాగారు. ఈ రెండు రాష్ట్రాలు బీజేపీకి అనుకూలంగా లేనివి. ఢిల్లీలో ఎన్నికలకు ముందు ఎలాగైనా ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించాలన్న లక్ష్యంతో బీజేపీ నాయకత్వం లిక్కర్ స్కామ్ పేరుతో కేజ్రీవాల్ ను జైలులో పెట్టిందని అప్పట్లో ప్రతిపక్షం తీవ్రంగా విమర్శించేది. ఇలా కొద్దిమందిని దృష్టిలో ఉంచుకుని ఈ చట్టం తెస్తుండడం కరెక్టేనా అన్న చర్చ ఉంది. నిజంగానే మోడీకి అవినీతి వ్యవహారాలపై చిత్తశుద్ది ఉంటే ఏపీలో టీడీపీతో పొత్తు ఎలా పెట్టుకున్నారన్న ప్రశ్న వస్తుంది. ఎందుకంటే మోడీని అవినీతిపరుడని, టెర్రరిస్టు అని.. ఇంకా చాలాచాలా మాటలు టీడీపీ అధినేత, 2019 ఎన్నికలకు ముందు కూడా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు విమర్శించేవారు. మోడీ స్వయంగా ఏపీలో ఎన్నికల ప్రచారంలో చంద్రబాబుపై పలు అవినీతి ఆరోపణలు చేశారు. పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నిధులు ఇస్తుంటే చంద్రబాబు దానిని తనకు ఏటీఎం గా మార్చుకున్నారని ఆరోపించారు. ఎన్నికలలో చంద్రబాబు ఓటమి తర్వాత ఆయన పీఎస్ ఇంటిలో ఆదాయపన్ను శాఖ అధికారులు సోదాలు జరపగా వివిధ కాంట్రాక్టు వ్యవహారాలలో రెండువేల కోట్ల అక్రమాలు జరిగాయని తేలినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అదే కాదు. స్కిల్ స్కామ్ లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా అవినీతికి పాల్పడ్డారని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేసింది. అప్పటికే కేంద్రానికి చెందిన ఈడీ అదే కేసులో పలువురిని అరెస్టు చేసింది. చంద్రబాబు వరకు కేసును ఈడీ తీసుకు రాలేదు. ఈలోగా టీడీపీతో మళ్లీ బీజేపీ జత కట్టింది. మరి ఇప్పుడు ఆ ఆరోపణలు సంగతేమిటి? అసలు ఆ కేసులలో నిజానిజాలు ఏమిటి? అన్యాయంగా చంద్రబాబు మీద ఆ ఆరోపణలు చేశారా?లేక వాస్తవం ఉందా? అన్నది ప్రజలకు తెలియనవసరం లేదా? తన ప్రభుత్వ ఓటమి తర్వాత చంద్రబాబు ఈ పరిణామాలను ఊహించే తెలివిగా బీజేపీ పెద్దలతో రాజీ చేసుకున్నారన్నది చాలా మంది భావన. ఆ తర్వాత బతిమలాడి బీజేపీతో పొత్తు కుదుర్చుకున్నారన్నది బహిరంగ రహస్యమే. ఇలాంటివాటి గురించి మోడీ జవాబు ఇచ్చే పరిస్థితి ఉందా? ఇప్పుడు కూడా బీజేపీయేతర పార్టీల ప్రభుత్వాలను ఇరుకున పెట్టడానికి, తమ మిత్రపక్షాలైన టీడీపీ, జేడీ(యూ)లను తమ అదుపులో ఉంచుకోవడానికి ఇలాంటి చట్టం తెస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. దానికి తగినట్లుగానే టీడీపీ లోక్‌సభ పక్ష నేత లావు కృష్ణదేవరాయలు ఈ బిల్లును సమర్థిస్తూనే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, లోపాలను సరిదిద్దాలని, జాయింట్ పార్లమెంటరీ కమిటీలో చర్చ జరుగుతుందని అన్నారు. అంటే ఈ బిల్లుపై వారు లోపల భయపడుతున్నట్లు తెలుస్తూనే ఉంది. జేడీ(యూ) నేత త్యాగి కూడా అదే తరహాలో స్పందించారు. కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలలో నిజం ఉన్నా, లేకపోయినా, చంద్రబాబు విషయంలో బీజేపీ అనుసరించిన ద్వంద్వ విధానం సహజంగానే ఈ సందేహాలకు తావిస్తుంది. ఇండియా కూటమి లోనే అవినీతిపరులు ఉన్నట్లు తమ పక్షంలో ఎవరూ లేనట్లు మోడీ మాట్లాడినా జనం ఎవరూ నమ్మే పరిస్థితి లేదు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో అవినీతి ఆరోపణలు వచ్చినా ఎందరిపై కేసులు పెడుతున్నారు? దేశ ప్రధాని మీద కేసు పెట్టే పరిస్థితి ఉందా? అలాగే ముఖ్యమంత్రి మీద కూడా రాష్ట్ర స్థాయిలో కేసులు పెట్టడం తేలిక కాదు. కాకపోతే న్యాయ వ్యవస్థను అడ్డు పెట్టుకుని కేంద్రం లోని అధికార పార్టీ తమ వ్యతిరేక పార్టీల సీఎం లను ఇబ్బంది పెట్టే అవకాశం ఉండవచ్చు. మరో ఉదాహరణ చూద్దాం. దశాబ్దాల కిందట కేంద్రం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తెచ్చింది. అయినా దాని అమలు ఎలా ఉందో చూస్తూనే ఉన్నాం. ఇదే మోడీ ప్రభుత్వం ఇందులో ద్వంద ప్రమాణాలు పాటించడం లేదా? సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి శరద్ యాదవ్ జేడీ(యూ) పార్టీకి దూరం అయ్యారు. ఆ క్రమంలో ఆయనపై అనర్హత వేటు వేయాలని నితీష్ కుమార్ నాయకత్వంలోని జేడీ(యూ) కోరింది. దానిని ఆఘమేఘాల మీద ఆమోదించి అనర్హత వేటు వేసేశారు. తమ ఎంపీ రఘురామ కృష్ణంరాజు ఉల్లంఘనలకు పాల్పడ్డారని, ఆయనను అనర్హుడిని చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ లోక్ సభ స్పీకర్ ను కోరింది. మొత్తం టర్మ్ పూర్తయ్యింది కాని, ఆ పిటిషన్‌ను తేల్చలేదు. ఇంకా పలు ఉదాహరణలు ఇలాంటివి ఉన్నాయి. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? 2014-19 మధ్యకాలంలో ఏపీలో అధికార తెలుగుదేశం పార్టీ 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను లాక్కోవడమే కాకుండా, వారిలో నలుగురికి మంత్రి పదవులు కూడా కట్టబెట్టింది. అయినా ఆనాటి స్పీకర్ కోడెల శివప్రసాదరావు ఒక్కరిపై కూడా చర్య తీసుకోలేదు. ఇప్పుడు తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పది మంది కాంగ్రెస్‌లోకి ఫిరాయించారు. వారిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ అటు శాసన వ్యవస్థలోను, ఇటు న్యాయ వ్యవస్థలోను పోరాడుతోంది. ఇంతవరకు అదేమీ తేలలేదు. అలాగే అంతకుముందు టర్మ్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పలువురు బీఆర్ఎస్‌లోకి ఫిరాయించారు. వారిపై అప్పటి స్పీకర్ చర్య తీసుకోలేదు. పైగా వారంతా బీఆర్ఎస్‌లో విలీనమైనట్లు ప్రకటించారు. కేంద్రంలోను, వివిధ రాష్ట్రాలలోను పరిస్థితులు ఇలాఉంటే ఇప్పుడు కేంద్రం తీసుకువస్తున్న ఈ కొత్త చట్టం ఎలాంటి దుష్పరిణామాలకు దారి తీస్తుందా అన్న భయం అందరిలో ఉంది

# నేను గాంధీ కుటుంబానికి భక్తుడిని.. క్షమాపణలు చెప్పడానికి సిద్ధం: డీకే శివకుమార్



**బెంగళూరు:** కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ క్షమాపణలకు సిద్ధపడ్డారు. కానీ, ఆ క్షమాపణలు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి కాదని.. నిజంగా ఎవరి మనోభావాలు అయినా దెబ్బతిని ఉంటే చెబుతానని అంటున్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఆర్ఎస్ఎస్ గీతాన్ని ఆలపించటం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై బీజేపీ హర్షం వ్యక్తం చేయగా.. కాంగ్రెస్ నేతలంతా ఆశ్చర్యానికి గురయ్యారు. అయితే ఇదే పని వేరే ఎవరైనా చేసి ఉంటే.. ఈ పాటికి కాంగ్రెస్ చర్యలు తీసుకునే ఉండేదన్న కామెంట్లు బలంగా వినిపించాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై తాజాగా డీకే స్పందించారు. "బీజేపీని విమర్శించేందుకే నేను ఆ పాట పాడాను. కానీ కొందరు దీనిద్వారా రాజకీయ లబ్ధి పొందాలని అనుకుంటు న్నారు. ప్రజల్లో గందరగోళం సృష్టించాలని చూస్తున్నారు. నేను ఎవరి మనోభావాలు దెబ్బతీయాలని అనుకోవడం లేదు. ఈ వ్యవహారంతో ఎవరైనా బాధపడిఉంటే.. అందుకు చింతిస్తున్నాను. నేను క్షమాపణలు చెప్తాను. అయితే అవి రాజకీయ ఒత్తిడివల్ల చెప్పే క్షమాపణలు కాదు అని అన్నారాయన. అలాగే గాంధీ కుటుంబం కాంగ్రెస్ పార్టీపై తనకున్న నిబద్ధత తిరుగులేనిదని వ్యాఖ్యానించారు. నేను కాంగ్రెస్ వ్యక్తిగానే జన్మించా.. అలాగే మరణిస్తా. గాంధీ కుటుంబం నాకు దైవంతో సమానం. నేను వారి భక్తుడిని అని స్పష్టం చేశారు. ఇటీవల అసెంబ్లీలో చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై చర్చ నడిచింది. ఆ సమయంలో డీకే శివకుమార్ విపక్షాల విమర్శలకు బదులిస్తూ.. ఆర్ఎస్ఎస్ గేయాన్ని ఆలపించారు. 'నమస్తే సదా వస్తలే మాతృభూమే' అంటూ ఆయన నోట రావడంతో బీజేపీ సభ్యులు బల్లలు చరుస్తూ మద్దతిచ్చారు. సభ రికార్డుల నుంచి ఈ గీతాన్ని తొలగించరాదంటూ వారు నినదించారు. కాంగ్రెస్ వాళ్లు మాత్రం ఆ పరిణామాన్ని మౌనంగా చూస్తూ ఉండిపోయారు

## వరద ఉగ్రరూపం.. కొట్టుకుపోయిన హైవే

**మనాలీ :** హిమాచల్ ప్రదేశ్‌పై మళ్లీ ప్రకృతి తన ప్రకోపాన్ని చూపించింది. తీవ్ర స్థాయి వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడ్డాయి. భారీ వరదల వల్ల కిరాట్పూర్-మనాలీ జాతీయ హైవేపై నష్టం జరిగింది. దీంతో మండీ, మనాలీ లో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించిపోయింది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల .. బియాస్ నది ఉప్పొంగుతున్నది. దాని ఉప నదులు కూడా ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో ఎమర్జెన్సీ చర్యలు చేపడుతున్నారు. జాతీయ రహదారి పలు ప్రదేశాల్లో బ్లాక్ అయ్యింది. మనాలీ సమీపంలో ఉన్న బిందు ధంక్ వద్ద బియాస్ నది వరద నీటికి జాతీయ హైవే కొట్టుకుపోయింది. దీంతో పాపులర్ టూరిస్టు కేంద్రానికి రాకపోకలు తెగిపోయాయి. మనాలీలో నది సమీపంలో ఉన్న ఓ హోటల్.. ఆ వరదలో కొట్టుకుపోయింది. మండి, కుల్లు ప్రాంతాల్లో డేంజర్ మార్క్ దాటి నది ప్రవాహిస్తున్నది. లోతట్టు ప్రాంతాల్లో జీవిస్తున్న వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నది. బహంగ్, అలూ గ్రౌండ్ ప్రాంతాల నుంచి జనాలను తరలిస్తున్నారు. మరో 24 గంటల పాటు నది సమీపానికి వెళ్లవద్దు అని టూరిస్టులకు అధికారులు వార్నింగ్ ఇచ్చారు.

**బియాస్ బీభత్సం**

బియాస్ నది పొంగిపొర్లుతుండటంతో మనాలిలోని ఒక బహుళ అంతస్తుల హోటల్, నాలుగు దుకాణాలు కొట్టుకుపోయాయి. మనాలి-లేహ్ హైవే పలు చోట్ల దిగ్బంధంలో చిక్కుకుంది. రోడ్ల కనెక్టివిటీ, విద్యుత్ లేకపోవడంతో వందలాది మంది ప్రజలు పలు ప్రాంతాల్లో ఎక్కడికక్కడే నిలిచిపోయారు. బహంగ్‌లోని రెండంతస్తుల భవనం వరదనీటిలో కొట్టుకుపోగా, రెండు రెస్టారెంట్లు, రెండు దుకాణాలు కుప్పకూలాయి. పలు ప్రాంతాల్లో భారీగా ఆస్తినష్టం జరిగింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. లోడింగ్‌తో ఉన్న హెవీ-డ్యూటీ ట్రక్ వరదనీటిలో కొట్టుకుపోయింది. ఇంతవరకూ వాహనం జాడ కనిపించలేదని చెబుతున్నారు. కులు-మనాలి మధ్య హైవే స్ట్రెచ్‌లు కొట్టుకుపోవడంతో లేహ్-మనాలి హైవేలో రాకపోకలను నిలిపివేశారు. బియాస్ నదిలో నీటిమట్టం ఆకస్మికంగా పెరగడంతో పత్లికుహల్‌లోని పలు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరింది. ఒక ఫ్యాక్టరీలోని వస్తువులన్నీ కొట్టుకుపోయాయి.

## బిహార్ 'ఓట్ల చోరీ' విమర్శలు.. ప్రజాభిప్రాయం కోరనున్న ఈసీ




**ఇంటర్నెట్ డెస్క్:** కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ సర్కారు ఎన్నికల సంఘం తో కుమ్మక్కై బిహార్ ప్రజల ఓట్లను దొంగిలించే ప్రయత్నాలు చేస్తోందని ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. తాము చేపట్టిన బిహార్ ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన వివిధ అంశాలపై తమ అభిప్రాయం తెలపాలని రాష్ట్ర ప్రజలను కోరేందుకు పోల్‌ప్యానల్ ఐదు ప్రశ్నలను సిద్ధం చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అవి

ఓటర్ల జాబితాలను సవరించి, విస్తృతంగా పరిశీలించాలా?
చనిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలా?
రెండు ప్రాంతాల్లో నమోదైన ఓటర్ల పేర్లను ఒకదగ్గరి నుంచి తొలగించాలా?
ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన ఓటర్లను జాబితా నుంచి మినహాయించాలా?
విదేశీయులు, ఇతర రాష్ట్రాల ప్రజల ఓటు హక్కును తిరస్కరించాలా?

ఈ ప్రశ్నల ఆధారంగా బిహార్ వ్యాప్తంగా సర్వే చేసి ఓటర్ల జాబితా సవరణపై ప్రజలు ఏమనుకుంటున్నారనే విషయాన్ని స్వయంగా తెలుసుకోవడానికి ఎన్నికల కమిషన్ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై తగిన సమాధానం చెప్పేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బిహార్‌లో ఓటరు జాబితా నుంచి దాదాపు 65 లక్షల మంది ఓటర్లను తొలగించామని పేర్కొంటూ ఈసీ ఇటీవల ముసాయిదా విడుదల చేసింది. ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. గుజరాత్ వ్యక్తులు బిహార్‌లో ఓటర్లుగా మారుతున్నారని, ప్రాణాలతో ఉన్న వారిని చనిపోయినట్లుగా పేర్కొంటూ వారిని జాబితా నుంచి తొలగిస్తున్నారని పేర్కొన్నాయి. తొలగించిన ఓటర్ల పేర్లను వెల్లడించాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు సుప్రీం కోర్టులో పిటిషన్లు వేశాయి. వీటిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఎస్ఐఆర్ కింద తొలగించిన 65 లక్షల మంది పేర్లను వెల్లడించాలని ఈసీకి సూచించింది.

## గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** గవర్నర్ అధికారాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆర్టికల్ 200 ప్రకారం బిల్లులను ఆపే అధికారం గవర్నర్‌కు ఉంటే.. మనీ బిల్లులను ఆపే అధికారం కూడా గవర్నర్‌కు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ అంశం కొంత సమస్యాత్మకమనేనని రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. బిల్లులకు గవర్నర్లు ఆమోదం ఇవ్వకుండా వీటో చేస్తే.. వారు మనీ బిల్లులను కూడా అడ్డుకోవచ్చని అభిప్రాయం వ్యక్తం చేసింది. సుప్రీం ధర్మాసనం అభిప్రాయంతో సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఏకీభవించారు. బిల్లుల ఆమోదం అంశంలో గవర్నర్లు, రాష్ట్రపతికి కాలపరిమితి విధించడంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది. బిల్లులను 3 నెలల గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదించాలంటూ గతంలో జస్టిస్ పార్థీవాలా ధర్మాసనం ఇచ్చిన తీర్పుపై దుమారం రేగింది. దీంతో రాష్ట్రపతి దౌపది ముర్ము 12 సందేహాలను లేవనెత్తారు. రాజ్యాంగంలో లేని అధికారాలపై సుప్రీంకోర్టు తీర్పులు ఎలా ఇవ్వగలదని అపెక్స్ కోర్టుకు 12 ప్రశ్నలతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లేఖ రాశారు. ఈ నేపథ్యంలో సీజైఐ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్‌నాథ్, పీఎస్ నరసింహా, ఏఎస్ చందూర్‌కర్‌తో కూడిన రాజ్యాంగ ధర్మసనం మంగళవారం నాడు విచారణ జరుపుతోంది.

## బీహార్ ఎన్నికలకు ముందే కొత్త అధ్యక్షుడి ఎంపికకు బీజేపీ సన్నాహాలు



బీజేపీ నూతన అధ్యక్షుడి ఎంపికకు ఆ పార్టీ సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే పలు కారణాలతో అధ్యక్షుడి ఎన్నిక ఆలస్యమైంది. కాబట్టి బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ ప్రకటనకు ముందే నూతన అధ్యక్షుడిని ఎన్నుకోవాలని యోచిస్తోంది. ఆ మేరకు త్వరలో అధికారికంగా ఈ నిర్ణయం వెలువడే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ విషయంలో ఇప్పటికే పార్టీ అగ్రనాయకుల మధ్య సంప్రదింపులు జరుగుతున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబరు 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక తర్వాత నూతన సారథి ఎంపికపై బీజేపీ వేగం పెంచనుందని, ఈ ఎంపికకు సంబంధించి ఇప్పటికే కొంతమంది వ్యక్తుల పేర్లను పార్టీ అధినేతలు పరిశీలించినట్లు సమాచారం. ఈసారి పార్టీ జాతీయ అధ్యక్ష పదవిని మహిళలకు ఇచ్చే అవకాశం ఉందంటూ ఇటీవల వార్తలు వచ్చాయి. అందులో ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ఏపీ బీజేపీ ఎంపీ పురందేశ్వరీతోపాటు పలువురి పేర్లు వినిపించాయి. బీజేపీ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి సామాజిక సమీకరణాలను కాకుండా పార్టీని బలోపేతం చేయగలిగే నాయకుడిని ఎన్నుకోవడానికే ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది. బీజేపీ సంస్థాగత ఎన్నికలు ప్రతి మూడేళ్లకోసారి జరుగుతుంటాయి. ప్రస్తుత జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా 2019 నుంచి ఆ పదవిలో కొనసాగుతున్నారు. ఆయన రెండో టర్మ్ 2024 జూన్‌తో ముగిసినప్పటికీ.. ప్రస్తుతం ఆయన కేంద్రమంత్రిగా, పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతల్లో కొనసాగుతున్నారు. బీజేపీ నూతన అధ్యక్షుడి ఎన్నిక చేపట్టాలంటే 50 శాతం రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తికావడం తప్పనిసరి. దీనికి ముందు బూత్, మండల, జిల్లా స్థాయిలకు ఎన్నికలు నిర్వహించాలి. అయితే ఇప్పటికే ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ హర్యానా, జార?ండ్, మహారాష్ట్ర, ఢిల్లీల్లో అసెంబ్లీ ఎన్నికలు, ఆ తర్వాత పార్లమెంటు సమావేశాలు ఉండటంతో జాప్యం జరిగింది.

# దొంగ ఓట్లను తొలగించి అసెంబ్లీ ఎన్నికలకు వెళదామా?

**-మొదటిపేజీ తరువాయి**

నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా. దీనికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమా?"అంటూ సవాల్ విసిరారు. పార్లమెంట్ ఎన్నికల్లో 2 లక్షల 25 వేల భారీ మెజారిటీతో గెలిపిస్తే దొంగ ఓట్లంటూ కరీంనగర్ ప్రజలను కాంగ్రెస్ అవమానిస్తోందని మండి పడ్డారు. ఈ దేశంలో 20 నెలల పాలనలో పంచాయతీలకు నయాపైసా ఇయ్యని పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ మాత్రమేనని విమర్శించారు. పంచాయతీలకు అప్పుడైనా, ఇప్పుడైనా నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమేనన్నారు. ఆ కేంద్ర నిధుల కోసమే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించుకుంటున్నారే తప్ప ఎన్నికలు జరపాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ కు లేనేలేదని అన్నారు. ఈరోజు కరీంనగర్ వచ్చిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మీడియా ప్రతినిధులు కలిసి మహేశ్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించగా స్పందిస్తూ మహేశ్ గౌడ్ పైనా, కాంగ్రెస్ నేతలపైనా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏమన్నారంటే...మహేశ్ గౌడ్ పై నాకు వ్యక్తిగత కక్ష లేదు. ఆయన ఏం మాట్లాడారో ఆయనకే తెలియనట్లుంది. ఒక్కసారైనా వార్డు మెంబర్ గానో, ప్రజాప్రతినిధిగానో గెలిచి ఉంటే ఓట్ల చోరీ సంగతి తెలిసేది. ఆయన ఒక్కసారి కూడా వార్డు మెంబర్ గా కూడా గెలవని వ్యక్తి. ఓట్ల చోరీ సంగతి ఆయనకేం తెలుసు? కరీంనగర్ లో ఒక ఓటు వేసి జగిత్యాలలో మరో ఓటు చొప్పదండిలో ఇంకో ఓటు వేయడం సాధ్యమైతదా? ఆయన ఎట్లా మాట్లాడతారు? నన్ను కరీంనగర్ ప్రజలు 2 లక్షల 25 వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించారు. ఆయనేమో దొంగ ఓట్లతో గెలిచారని చెప్పి కరీంనగర్ ప్రజలను అవమానిస్తున్నారు. నేను సవాల్ చేస్తున్నా. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కదా. దొంగ ఓట్ల జాబితాను బయటపెట్టి వాటిని తొలగించాలని ఎలక్షన్ కమిషన్ కు లేఖ రాయండి. ఆ తరువాత అసెంబ్లీని రద్దు చేసి ఎన్నికలకు వెళ్దాం. ఒకవేళ కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తే నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా. కాంగ్రెస్ నేతలు ఊళ్లలోకి పోతే రాళ్లతో కొట్టేంత కోపంతో జనం ఉన్నారు. గ్రామ పంచాయతీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పైసా అయినా ఇచ్చిందా? నాకు తెలిసినంత వరకు 20 నెలల పాలనలో పంచాయతీలకు ఒక్కపైసా కూడా ఇయ్యని పార్టీ కాంగ్రెస్ పార్టీ. రేపు పంచాయతీ ఎన్నికలు సైతం కేంద్ర నిధుల కోసమే నిర్వహిస్తున్నారే తప్ప ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనే కాంగ్రెస్ కు లేదు. పంచాయతీలకు నిధులు ఇస్తోంది కేంద్ర ప్రభుత్వమే.మహేశ్ గౌడ్ ను చూస్తే గజిని సినిమా గుర్తుకొస్తుంది. హీరోకు 15 నిమిషాలకు మించి ఏదీ గుర్తుండదు. మహేశ్ గౌడ్ కూడా గజనీ లెక్క



తయారైండు. ఆయనే నన్ను బీసీ అన్నడు. బండి సంజయ్ బీసీ కాబట్టే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తొలగించారని మాట్లాడిండు. ఇప్పుడు మళ్లీ ఆయనే నన్ను దేశ్ ముఖ్ అని అంటున్నడు. ఆయన ఏం మాట్లాడుతున్నడో ఆయనకే అర్థం కావడం లేదు. బీసీ అంటూ బీసీ నాయకుడినే విమర్శిస్తారు. బీసీ రిజర్వేషన్ల అని చెప్పి ముస్లింలకు రిజర్వేషన్లు ఇస్తారు. బీసీని ఉప రాష్ట్రపతి చేస్తే ఆయనను ఓడగొట్టాలని చూస్తరు. ఓడిపోతారని తెలిసి రెడ్డి అభ్యర్థిని ఉపరాష్ట్రపతి బరిలో దింపుతున్నారు. చివరకు ఆ సామాజికవర్గం వాళ్లు కూడా కాంగ్రెస్ ను తిడుతున్నరు.కరీంనగర్ లో చాలా మంది మైనారిటీ ఇండ్లలో వందల కొద్ది దొంగ ఓట్లున్నాయి. వాటిని తొలగించాలని మాజీ మేయర్ సునీల్ రావు ఫిర్యాదు చేశారు. మైనారిటీ ఓట్లు ఏ పార్టీలకు పడతాయో మీకు తెలుసు. ఆ దొంగ ఓట్లు వేసుకున్నా గెలవలేకపోయిన పార్టీ కాంగ్రెస్. దొంగ ఓట్లతో గెలవాలనుకుంటే 8 ఎంపీ సీట్లు మాత్రమే బీజేపీ ఎందుకు గెలుస్తుంది. మొత్తం ఎంపీ స్థానాలను గెలుచుకునే వాళ్లం కదా? కర్నాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎట్లా అధికారంలోకి వస్తుంది? గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 8 ఎమ్మెల్యే సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి? నేను దొంగ ఓట్లతో గెలిచి ఉంటే ఎన్నికలైపోయిన వెంటనే ఎలక్షన్ కమిషన్ కు ఎందుకు ఫిర్యాదు చేయలేదు? ఇంగిత జా&ఝునం లేకుండా మాట్లాడితే ఎట్లా? నాకు తెలిసినంత వరకు ఆయనకు (మహేశ్ గౌడ్) భద్రత ఇవ్వడం లేదట. బండి సంజయ్ ను తిడితే బీజేపీ నాయకులు ధర్నాలు చేసి అడ్డుకుంటారు. ఆందోళనలు చేస్తారు కాబట్టి అప్పుడైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తనకు భద్రతను పెంచుతుందనే ఉద్దేశంతోనే ఆయన మాట్లాడినట్లు కన్పిస్తోంది. మతం పేరు చెప్పి ఓట్లు అడిగే బిచ్చగాళ్లు బీజేపీ నాయకులని ఆయన అంటుంటే నవ్వొస్తుంది. ఎన్నికలున్నా లేకున్నా హిందూ సమాజం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం బరాబర్ బీజేపీ కొట్లాడతది.

బైంసాలో పేద హిందువుల ఇంగ్లను తగలబెట్టినప్పుడు ఈ కాంగ్రెసోళ్లు ఎటు పోయారు? గోహత్యలు జరుగుతుంటే ఎటు పోయారు? అనేక మంది హిందువులపై పీడీ యాక్టులు పెట్టి వేధిస్తుంటే ఎందుకు మాట్లాడటం లేదు? మక్కా యాత్రకు పోయే ముస్లింలకు డబ్బులిచ్చి అన్ని సౌకర్యాలిచ్చి పంపుతున్నారు. అయ్యప్ప భక్తులను పట్టించుకోరు. చివరకు గణేశ్ ఉత్సవాలు జరుపుకోవాలంటే రోడ్డుకు అడ్డం ఉందని, సౌండ్ పెట్టొద్దని, ర్యాలీలు చేయొద్దంటూ రకరకాల షరతులు పెడుతూ ఇబ్బంది పెడుతున్నరు. మేం బరాబర్ గణేశ్ ఉత్సవాల్లో సౌండ్ పెడతాం. చట్టానికి లోబడి ఉత్సవాలు జరుపుకుంటాం. ఓట్ల కోసం బిచ్చమెత్తుకునే బతుకు కాంగ్రెస్ దే. ఎన్నికలొస్తున్నయంటే టోపీలు పెట్టుకుని మసీదులకు పోయి ప్రార్థన చేస్తున్నట్లు నటించడమే కాదు జీవించే పార్టీ కాంగ్రెస్. ఇఫ్తార్ విందులిస్తూ నటించేది కాంగ్రెస్ నేతలు. సనాతన ధర్మం, హిందు ధర్మ పరిక్షణ కోసం మాట్లాడితే బిచ్చమెత్తుకున్నట్లా? అట్లయితే నేను చెబుతున్నా..నేను కరీంనగర్ ఎంపీగా గెలిచానంటే అది హిందూ ఓట్లతోనే. ఆ విషయాన్ని బరాబర్ చెబుతా. గల్లా ఎగరేసుకుని గర్వంగా చెబుతా తెలంగాణలోనూ హిందూ ఓటు బ్యాంకును తయారు చేస్తాం. కేంద్ర హోం బాధ్యతలు చూస్తున్న బండి సంజయ్ రోహింగ్యాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదని కొందరు అవగాహన లేని ఫాల్తుగాళ్లు మాట్లాడుతున్నరు. రోహింగ్యాలు 2014కు ముందు ఇతర దేశాల నుండి అక్రమంగా వలస వచ్చారు. అప్పుడు అధికారంలోకి ఉన్నది కాంగ్రెస్సే. మోదీ ప్రభుత్వం వచ్చాక అక్రమ వలసను నిరోధించేందుకు సరిహద్దు ప్రాంతాల్లో ఫెన్సింగ్ నిర్మిస్తోంది. లా అండ్ ఆర్డర్ రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉంటోంది. రోహింగ్యాలను పంపాలని చెబుతుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు సహకరించలేదు. పైగా ఓటు బ్యాంకు కోసం ఓటర్ కార్డులిచ్చి, రేషన్ కార్డులిచ్చి, ఇండ్లు ఇచ్చి వాళ్లను పెంచి పోషిస్తున్నరు. పాకిస్తాన్ నుండి వచ్చి రోహింగ్యాలు ఇండియాకు, పాకిస్తాన్ కు యుద్ధం జరిగితే ఎవరికి మద్దతిస్తారు? పాకిస్తాన్ కు మద్దతిచ్చే వాళ్లను ఓటు బ్యాంకు కోసం పెంచి పోషిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏమనాలి? కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక అక్రమ వలసలు లేకుండా నిరోధిస్తున్నాం. పాస్ పోర్టు, వీసా గడువు ముగిసిన తరువాత విదేశీయులందరినీ వాళ్ల దేశాలకు పంపిస్తున్నాం. ఇది తెలియని మూర్ఖులు బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ఉన్నారు కదా...ఆయనెందుకు రోహింగ్యాలపై చర్యలు తీసుకోలేదంటూ మూర్ఖంగా మాట్లాడుతున్నరు. వాళ్లు ఈ ముందు ఈ విషయాలు తెలుసుకుంటే మంచిది.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసం కసరత్తు

**-మొదటిపేజీ తరువాయి**

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నారు. ఆగస్టు 30వ తేదీన ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరిస్తామని ఎన్నికల సంఘం వెల్లడించింది. అలాగే ఆగస్టు 31వ తేదీన జిల్లా పంచాయతీ అధికారి గ్రామ పంచాయతీల వార్డుల వారీగా ఫోటో ఓటర్ల తుది జాబితాలను ప్రచురణ చేస్తారని ఎన్నికల సంఘం తెలిపింది. ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. గడువు ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లను విచారించిన హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్ 30వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. 2024, జనవరి 31వ తేదీతో సర్పంచుల పదవీ కాలం ముగిసింది. దీంతో ఏడాదిన్నరగా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడం లేదంటూ పలువురు కోర్టును ఆశ్రయించారు. దీంతో పై విధంగా కోర్టు తీర్పు వెలువరించింది.
మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన బిల్.. తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందింది. అనంతరం కేంద్రానికి పంపింది. దీనిపై కేంద్రం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ నేపథ్యంలో ఈ బిల్లును అమోదించాలం టూ తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలు దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా ఆందోళనలు చేపట్టిన విషయం విదితమే. ఇంకోవైపు ఈ బిల్లు ఆమోదం కోసం అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీతోపాటు బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు ఒకదానిపై ఒకటి విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటున్నాయి.

## అదే కోటా... అదే తీర్మానం?

**-మొదటిపేజీ తరువాయి**

ప్రొఫెసర్ కోదండరాం, ఆమేర్ అలీఖాన్‌లను అనర్హులుగా ప్రకటిస్తూ ఈ నెల 13న సుప్రీంకోర్టు ఉత్తర్వులిచ్చింది. దీంతో వారు పదవులను కోల్పోవాల్సి వచ్చింది. ఇదే అంశాన్ని ప్రస్తువిస్తూ సోమవారం ఓయూలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారుడికి తాము పదవి ఇస్తే పెద్దపెద్ద లాయర్లను పెట్టి కుట్రలు చేసి దింపేయాలని ప్రయత్నాలు చేశారని చెప్పారు. మళ్లీ ఆయన్ను ఎమ్మెల్సీని చేస్తానని ప్రకటించారు. దీనివెనుక గట్టి నిర్ణయుమే ఉందని కాంగ్రెస్ వర్గాలంటున్నాయి. కోదండరాంను మళ్లీ ఎమ్మెల్సీగా పంపేందుకు పార్టీ అధిష్టానం కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని, గవర్నర్ కోటాలో మళ్లీ కేబినెట్ ఆయన పేరును సిఫారసు చేస్తుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే సుప్రీంకోర్టు వచ్చే నెల 17న ఈ కేసుపై తదుపరి విచారణ చేపట్టనున్న నేపథ్యంలో ఈ నెల 29న జరిగే కేబినెట్‌లో తీర్మానం చేస్తారా లేక సెప్టెంబర్ 17న సుప్రీం ఏం చెబుతుందో పరిశీలించి ఆ తర్వాత జరిగే కేబినెట్‌లో ఆమోదిస్తారా అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉందంటున్నాయి. గవర్నర్ కోటాలో మళ్లీ నామినేట్ చేసేందుకు ఆ ఇద్దరూ ప్రాతినిధ్యం వహించిన స్థానాలను మండలి వర్గాలు ఖాళీగా చూపిన తర్వాత ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ కూడా ఇవ్వాల్సి ఉంటుందని.. నోటిఫికేషన్ వచ్చాకే కేబినెట్ తీర్మానం చేస్తుందని.. అప్పటికి కేసు పెండింగ్‌లో ఉన్నా కోదండరాం పేరును మళ్లీ సిఫార్సు చేసేందుకు సుప్రీంకోర్టే వెసులుబాటు ఇచ్చినందుకు ఇబ్బందులేవీ ఉండవని కాంగ్రెస్ వర్గాలంటున్నాయి. అయితే కోదండరాంను ఒక్కరినే మళ్లీ గవర్నర్ కోటాలో నామినేట్ చేస్తారా లేక ఆమేర్అలీఖాన్ పేరునూ జతచేస్తారా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది.

# అడ్డగోలుగా వసూళ్లు.. ఇంజనీరింగ్ కాలేజీల ఫీజులు

**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఇంజనీరిం గ్ సహా ఇతర ప్రొఫెషనల్ కాలేజీల్లో ఫీజుల నిర్ధారణకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మార్గదర్శకాలు ఉత్తుత్తి కొలమానాలను తలపిస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం జారీ చేసిన సవరణ నిబంధనలను పక్కనబెట్టి తూతూమంత్రం గా ఫీజులను నిర్ధారిస్తున్నట్టుగా తెలుస్తోంది. ఫీజుల నిర్ధారణ కోసం సోమవారం నుంచి ప్రారంభమైన కాలేజీల పునర్విచా రణ నామ్‌కేవాస్తేగా సాగుతుంది. ప్రభుత్వం సవరించిన నిబంధనల ప్రకారం కాలేజీల్లో ఏమున్నాయి? ఏం లేవో? తేల్చి ఫీజులను ఖరారు చేయకుండా కాలేజీలు ఇచ్చిన నివేదికలనే బేస్ చేసుకొని విచారిస్తున్నట్టు తెలుస్తోంది. ఇంజనీరింగ్ కాలేజీల ఫీజులపై తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ (టీఏఎఫ్ఆర్సీ) పునర్విచారణ నుంచి ప్రారంభమైంది. మొత్తం 160 ఇంజనీరింగ్ కాలేజీల ను సెప్టెంబర్ 3 వరకు పునర్విచారణ చేయనున్నారు. అయితే తొలిరోజై 20 కాలేజీలను పిలువగా, అందులో 17 కాలేజీలను టీఏఎఫ్ఆర్సీ అధికారులు విచారించి నట్టు తెలిసింది. మరో మూడు కాలేజీలు గైర్హాజరయ్యాయి. విచారణకు పిలిచిన కాలేజీల ఫీజులపై ఎలాంటి విచారణ జరగలేదని పలు కాలేజీల యా జమాన్యాలు తెలిపాయి. అయితే ఆయా కా లేజీల నుంచి టీఏఎఫ్ఆర్సీ అధికారులు గతంలో సమర్పించిన ఆడిటింగ్ నివేదికలు అసలైనవేనని అఫిడవిట్లు తీసుకొని పంపించేశారు.ప్రొఫెషనల్ కాలేజీల్లో ఫీజుల నిర్ధారణకు ప్రభుత్వం జారీచేసిన నిబంధనలు పక్కకేనన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ మార్గదర్శకాలు ఇప్పుడు వర్తించవని, వచ్చే బ్లాక్ (మూడేళ్లు) పీరియడ్‌కు వర్తిస్తాయని ఓ కీలక అధికారి పేర్కొన్నారు. మళ్లీ కోర్టు తీర్పు ఆధారంగా నడుచుకుంటామని, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ముందుకెళ్తామంటూ వ్యాఖ్యానించారు.




దీంతో కాలేజీల యాజమాన్యాల్లో గందరగోళం తలెత్తనున్నది.అయితే ఇంత కసరత్తు చేసి ఏం ప్రయోజనమన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఫీజుల పెంపుపై సర్కారు ఇటీవలే కీలక ఆదేశాలిస్తూ జీవో నంబర్ -33ను జారీచేసింది. కళాశాలలు సమర్పించే అకౌంట్లతో పాటు, మౌలిక వసతులు, ఫ్యాకల్టీ, కాలేజీ ర్యాంకింగ్, విద్యాప్రమాణాలను పరిగణనలోకి తీసుకొని ఫీజులను నిర్ధారించాలన్నది. కానీ అవేమీ పట్టించుకోకుండా కేవలం కాలేజీల నుంచి అఫిడవిట్లను మాత్రమే తీసుకుంటున్నారు. విద్యార్థుల హాజరు, అకడమిక్ పనితీరు, ఫేషియల్ రికగ్నిషన్ అమలు, ఆధార్ ఆధారిత ఫీజుల చెల్లింపులు, రీసెర్చ్, పరిశోధనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, రీసెర్చ్ ఆర్టికల్ల ప్రచురణ, అవార్డులు, ప్లేస్మెంట్స్, జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగ్ పరిశీలించిన తర్వాతే ఫీజులను నిర్ధారించాలన్నది. అకౌంట్స్, ఆడిటింగ్ నివేదికలు సరైనవేనని అఫిడవిట్ సమర్పించాలంది. తప్పులు లెక్కలు, సమర్పించిన కాలేజీలపై చట్టపరంగా చర్యలు తప్పవని జీవోలో హెచ్చరించింది. అయితే సోమవారం కాలేజీల నుంచి కేవలం అఫిడవిట్లు మాత్రమే తీసుకున్నట్టు తెలిసింది.

## తెలంగాణ అసెంబ్లీ స్పెషల్ సెషన్‌కు ముహూర్తం ఖరారు



**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ హీటెక్కడం ఖాయంగా కనిపిస్తోంది. కాళేశ్వరం నివేదిక సహా ఇతర అంశాలపై చర్చించేందుకు అసెంబ్లీ ప్రత్యేకంగా సమాచారం కానుంది. ఈ నెల 30 నుంచి ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈ నెల 29న తెలంగాణ కేబినెట్ భేటీలో స్పెషల్ సెషన్‌కు సంబంధించిన ఎజెండా ఖరారు కానుంది. మూడు లేదంటే ఐదు రోజులపాటు అసెం?బ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. కాళేశ్వరం కమిటీ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికతో పాటు బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించే యోచనలో ప్రభుత్వం ఉంది. ఇదిలా ఉంటే.. కాళేశ్వరం అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ రూపొందించిన నివేదికను అసెంబ్లీలో చర్చించాకే తదుపరి చర్యలు ఉంటాయని తెలంగాణ ప్రభుత్వం హైకోర్టుకు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. నివేదికపై చర్చ నేపథ్యంలో కేసీఆర్ అసెంబ్లీకి వస్తారా? అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## యాప్‌లో అప్‌లోడ్ చేస్తే రూ. 8100



**అదిలాబాద్ :** ఈ ఏడాది మీరు పత్తి సాగు చేస్తున్నారా..? అయితే మీరు ఈ విషయం తెలుసుకోవాల్సిందే.
రైతులందరూ మద్దతు ధర అందుకునేందుకు? కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా? కపాస్ కిసాన్ అనే యాప్ తీసుకొచ్చింది. పత్తి వేసిన రైతులు.. వారు పేర్లను సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు ఈ యాప్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అలా ఎంట్రీ చేసుకున్న వారు కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా.. కొనుగోలు కేంద్రాల్లో పత్తి పంటను అమ్ముకోవచ్చు. ఈ మేరకు మార్కెటింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ అయ్యాయి.ఈ యాప్ గురించి సమాచారం? దీన్ని మీరు ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మీకు తెలియకపోతే మీ పిల్లలను అడిగే చెబుతారు లేదా అధికారులను అయినా సంప్రదించచ్చు. ఆ తర్వాత యాప్‌లో ఆధార్ కార్డు, మీ భూమి రికార్డులు, పత్తి పంటకు సంబంధించి రెవిన్యూ శాఖ వారి ఇచ్చిన రికార్డును అప్‌లోడ్ చేయాలి. ఇలా చేయడం ద్వారా.. దేశవ్యాప్తంగా పత్తి రైతులు ఎందరున్నారు..? పత్తి పంట విస్తీర్ణం ఎంత అనే వివరాలు అన్నీ కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వద్ద రికార్డ్ అవుతాయి. మీకు మద్దతు ధర అందాలంటే.. వచ్చే నెలా ఆఖరులోపు యాప్‌లో రికార్డు చేయడం మార్చిపోవద్దు.ఈ ఏడాది పత్తికి కనీస మద్దతు ధర రూ.8,110గా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కపాస్? కిసాన్? యాప్‌లో రిజిస్టర్ అయిన రైతులు.. పత్తిని అమ్మే సమయంలో స్లాట్ బుక్ చేసుకోవాలి. అప్పుడు ఏ రోజు మీరు పత్తిని సీసీఐ కేంద్రానికి తీసుకెళ్లాలో యాప్ వివరాలు పంపుతుంది. ఈ పద్దతి వల్ల రైతులకు నీరీక్షణ సమస్యలు ఉండవు. స్లాట్ బుక్ చేసుకుంటేనే సౌలభ్యాన్ని పొందవచ్చు.సెప్టెంబర్ మొదటి వారం నుంచి నుంచి పత్తి పంట చేతికొస్తుంది. అయితే ఇటీవల కాలంలో విస్తారంగా వర్షాలు పడుతుండటంతో.. దిగుబడి పెరుగుతుందని రైతులు ఆశిస్తున్నారు.

# లోకల్ బాడీలో అయిన గులాబీ గుబాళించేనా

**వరంగల్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంత మేరకు విజయం సాధిస్తుందన్నది ఇప్పుడు తెలంగాణ రాజకీయాలలో హట్ టాపిక్ గా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లు కావస్తుంది. ఈ రెండేళ్ల పాలనపై కాంగ్రెస్ పనితీరుపై ప్రజలు ఎలా ఆలోచిస్తున్నారన్న విషయం ఈ ఎన్నికల ద్వారా స్పష్టమవుతుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ కు ఒక అడ్వాంటేజీ ఉంది. అదేమంటే అధికారంలో ఉండటంతో బలం, బలగానికి సంబంధించి మాత్రమే కాకుండా అన్ని విషయాల్లో అది ముందుకు వెళ్లే అవకాశముంది. కానీ బీఆర్ఎస్ విషయంలో అలా చూడలేం. గత రెండేళ్లుగా బీఆర్ఎస్ ప్రతిపక్షంగా పెద్దగా సక్సెస్ ఫుల్ గా పనిచేయలేదన్న విమర్శలు బాగా వినిపిస్తున్నాయి... బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల్లో ఓటమి పాలయిన నాటి నుంచి ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కే పరిమితమయ్యారు. ఆయన అప్పుడప్పుడు జనంలోకి వచ్చినా అది పార్లమెంటు ఎన్నికల సందర్భంగానే. ఇక గులాబీ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు జరిగి కొన్నినెలలు గడిచాయి. వరంగల్ లో జరిగిన భారీ బహిరంగ సభలో ఇకపై జనంలోనే ఉంటానని కేసీఆర్ చెప్పారు. ఏప్రిల్ లో జరిగిన ఈ బహిరంగ సభ తర్వాత కేసీఆర్ జనంలోకి వచ్చింది లేదు. ఎక్కడా కార్యక్రమాల్లో పాల్గొంది లేదు. ఆయన చెప్పిన మాట మీద నిలబడడు అనడానికి ఇది ఉదాహరణ అని పార్టీ నేతలే వ్యాఖ్యానిస్తున్నారు. సిల్వర్ జూబ్లీ సభ జరిగిన తర్వాత ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ అధినేత గళం విప్పకపోవడాన్నికూడా కొందరు తప్పుపడుతున్నారు. . ఇక అదేసమయంలో బీఆర్ఎస్ లోనూ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితల మధ్య ఆధిపత్య పోరు కూడా ప్రజల్లో పార్టీని పలుచన చేసింది. పార్టీ క్యాడర్ లోనూ అయోమయం నెలకొంది. ఎవరు అవునన్నా, కాదన్నా పార్టీలో రెండు గ్రూపులు అయితే ఉన్నాయన్నది కవిత రాస్తున్న లేఖల ద్వారా బయటపడుతుండటంతో నవ్వులపాలయింది కారు పార్టీ. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాన్ని ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలనుకున్నా ముందు ఫ్యామిలీ సర్కస్ మాటేమిటని ప్రత్యర్థులు ప్రశ్నించే అవకాశముంది. అలాగే ఇప్పుడు రెండు గ్రూపులు కారు పార్టీలో బహిరంగంగా




సవాళ్లు విసురుకుంటుండటంతో క్యాడర్ లో కూడా నిరుత్సాహం నెలకొంది. ఈ పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో కారు ఎలా ముందుకు వెళుతుందన్నది చూడాల్సి ఉంది. స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ వెళ్లినా ఫలితం ఎంత మేరకు కనిపిస్తుందన్నది ఆ పార్టీ నేతలకు మింగుడపడటం లేదు.

# అవకాడో తింటే ఈ సమస్యలన్నీ దూరం..



సూపర్‌ఫుడ్ అవకాడో పోషకాలతో నిండి ఉంటుంది. దీన్ని ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుంది. అవకాడో.. ఈ పండు రెగ్యులర్ ఫ్రూట్స్ కంటే బోలెడన్నీ హెల్త్ బెనిఫిట్స్‌ని కలిగి ఉంటాయి. ఈ అవకాడోలో ప్రోటీన్ పుష్కలంగా ఉంటుంది. అవకాడో మధ్య అమెరికాలో పుట్టింది.. దీనిని తరచుగా శాండ్‌విచ్‌లు, సలాడ్‌లు, స్మూతీల రూపంలో తీసుకుంటారు. బరువును నియంత్రించడంలో అవకాడో అద్భుతంగా పనిచేస్తుంది. ఇది ఎముక ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవారికి మంచిది. ఇందులో విటమిన్ ఇ, ఫైబర్ ఉంటుంది. ఇది కడుపు నిండిన అనుభూతి కలిగిస్తుంది. అవకాడో తక్షణ శక్తి కూడా అందిస్తుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కూడా అదుపులో ఉంచుతుంది. అంతేకాదు రక్తపోటును కూడా ఇది నివారిస్తుంది.అవకాడో ఒక ఫైబర్ ఆహారం. ఇది మన జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. దీనిని క్రమం తప్పకుండా తీసుకుంటే, మలబద్ధకం, గ్యాస్ వంటి సమస్యలు దూరంగా ఉంటాయి. ఈ పండులో విటమిన్ కె, విటమిన్ బి6, విటమిన్ సి, విటమిన్ ఇ తగినంత పరిమాణంలో కనిపిస్తాయి. ఇది ఎముకలను బలపరుస్తుంది. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా ఉండటం వల్ల, ఇది మన కణాలను ఫ్రీ రాడికల్స్ హానికరమైన ప్రభావాల నుండి రక్షిస్తుంది. అవకాడోలో పొటాషియం ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అదే సమయంలో, విటమిన్ సి ఉండటం రోగనిరోధక శక్తిని కూడా బలపరుస్తుంది. మెగ్నీషియం మంచి మూలం కాబట్టి, అవకాడో తీసుకోవడం నరాలు, కండరాలకు కూడా మంచిది. గర్భిణీ స్త్రీలు అవకాడో తీసుకోవడం ద్వారా తగినంత మొత్తంలో ఫోలేట్ పొందుతారు. ఇది శిశువు వెన్నుపాము, మెదడు అభివృద్ధికి అవసరం. ఇది మిమ్మల్ని అనేక వ్యాధుల నుండి దూరంగా ఉంచుతుంది. విటమిన్లు, ఖనిజాల మంచి వనరుగా ఉండటం వల్ల, ఇది శరీరానికి అనేక ముఖ్యమైన ప్రయోజనాలను అందిస్తుంది. అవకాడో మన రక్తంలో చక్కెరను సమతుల్యం చేస్తుంది. దీనికి చాలా తక్కువ గ్లైసెమిక్ సూచిక ఉంటుంది. డయాబెటిక్ రోగులు తమ ఆహారంలో అవకాడోను తప్పనిసరిగా చేర్చుకోవాలి. ఇందులో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలలో ఆకస్మిక మార్పులను నివారిస్తాయి. అవకాడోలో విటమిన్ బి6 ఉండటం వల్ల, ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. దీనిని తీసుకోవడం వల్ల మన జ్ఞాపకశక్తి మెరుగుపడు తుంది. మన మానసిక స్థితి మెరుగుపడుతుంది. ఇది మెదడులో న్యూరోట్రాన్స్మిటర్లను ఉత్పత్తి చేయడం ద్వారా మెదడు కణాలను కూడా పోషిస్తుంది. అవకాడోలో పొటాషియం ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి చాలా అవసరం. అవకాడోలో అసంతృప్త కొవ్వు ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను సమతుల్యం చేస్తుంది. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండెపోటు, రక్తపోటు సంబంధిత సమస్యలు తగ్గుతాయి. అవకాడోలో అధిక ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. దీనిని తీసుకోవడం వల్ల గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. ఫైబర్ తీసుకోవడం వల్ల ప్రేగులకు మేలు జరుగుతుంది. ఇది మన ప్రేగులను శుభ్రపరుస్తుంది. జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. అవకాడో ఒక ఫైబర్ ఫుడ్. ఇందులో తక్కువ మొత్తంలో కేలరీలు ఉంటాయి. ఫైబర్ ఉండటం వల్ల, దీనిని తిన్న తర్వాత ఎక్కువసేపు ఆకలిగా అనిపించదు. ఇది కొవ్వును కరిగించే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. బరువు తగ్గడంలో సహాయపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి అవకాడో అనువైన పండు. దీనితో పాటు, విటమిన్ ఇు ఇందులో ఉంటుంది. ఇది మన జుట్టును బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. అవకాడో నూనె జుట్టుకు అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఇది మన చర్మానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది యాంటీ ఏజింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది.

# బలంగా పెరగాలంటే ఇవి తప్పనిసరి..



జుట్టు వేగంగా పెరగడానికి పోషకాహారం ప్రత్యేక ప్రాముఖ్యత కలిగి ఉంది. సరైన ఆహారం లేకపోవడం, ఒత్తిడి, మారుతున్న జీవనశైలి కారణంగా జుట్టు రాలడం సమస్య వేగంగా పెరుగుతోంది. పరిశోధన ప్రకారం, మన జుట్టులో 90శాతం ప్రోటీన్ అంటే కెరాటిన్‌తో తయారవుతుంది. శరీరానికి పూర్తి ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలు, ముఖ్యమైన అమైనో ఆమ్లాలు లభిస్తే, జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. వాటి పెరుగుదల కూడా బాగుంటుంది. ఒక నివేదిక ప్రకారం, జుట్టు బలం, మెరుపు, వేగంగా పెరగడానికి సమతుల్య ఆహారం అవసరం. అందువల్ల, మీరు జుట్టు వేగంగా పెరగాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో తెలుసుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు తప్పక తినాలని నిపుణులు చెబుతున్నారు. 1. గుడ్డు - గుడ్లలో ప్రోటీన్, బయోటిన్, జింక్ పుష్కలంగా ఉంటాయి. జుట్టు నిర్మాణానికి ప్రోటీన్ అవసరం. అంటే కెరాటిన్. బయోటిన్ జుట్టును బలపరుస్తుంది. దాని కొత్త పెరుగుదలను వేగవంతం చేస్తుంది. జింక్ నెత్తిమీద చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. 2. పాలకూర - పాలకూరలో ఫోలేట్‌తో పాటు ఇనుము, విటమిన్ ఎ, సి ఉంటాయి. శరీరానికి ఆక్సిజన్ సరఫరా చేయడం ద్వారా ఇనుము జుట్టు మూలాలను బలపరుస్తుంది. విటమిన్ ఎ, సి తలపై సహజ నూనె అంటే సెబమ్ ఏర్పడటానికి సహాయపడతాయి. ఇది జుట్టు పొడిబారడాన్ని తగ్గిస్తుంది. 3. బెర్రీలు - స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్బెర్రీస్ వంటి బెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి జుట్టు కణాలను ఫ్రీ-రాడికల్ నష్టం నుండి రక్షిస్తాయి. జుట్టు విచ్ఛిన్నతను నిరోధించే కొల్లాజెన్‌ను నిర్మించడంలో సహాయపడతాయి. 4. చేపలు - సాల్మన్, సార్డిన్ వంటి చేపలలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ డి, ప్రోటీన్లు లభిస్తాయి.. ఇవి జుట్టు మూలాలను బలోపేతం చేస్తాయి. కొత్త జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తాయి. ఒమేగా-3 జుట్టు పొడిగా మారడానికి అనుమతించదు. 5. వాల్‌నట్స్ - వాల్‌నట్స్ ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ ఇ, బయోటిన్‌లకు చాలా మంచి మూలం. అవి జుట్టు కణాలలో వాపును తగ్గిస్తాయి. బలాన్ని పెంచుతాయి. బయోటిన్ జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. 6. క్యారెట్లు - క్యారెట్లలో బీటా-కెరోటిన్, విటమిన్ ఎ ఉంటాయి. ఇవి తల చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. జుట్టుకు సహజమైన మెరుపును తెస్తాయి. విటమిన్ ఎ జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. జుట్టు విరిగిపోకుండా, రాలకుండా నిరోధిస్తుంది. 7. విత్తనాలు -గుమ్మడికాయ, అవిసె, చియా వంటి విత్తనాలలో జింక్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ బి పుష్కలంగా ఉంటాయి. అవి జుట్టు ఆకృతిని మెరుగుపరుస్తాయి. కొత్త పెరుగుదలను వేగవంతం చేస్తాయి. 8. బీన్స్ - బీన్స్ వంటి ఆహారాలు అంటే కిడ్నీ బీన్స్, చిక్‌పీస్, బ్లాక్ ఐడ్ బఠానీలు ప్రోటీన్, ఐరన్, బయోటిన్‌తో సమృద్ధిగా ఉంటాయి. ఇవి శాఖాహారులకు జుట్టుకు ఉత్తమమైన ఆహారాలు. 9. చిలగడదుంప - చిలగడదుంపలో బీటా-కెరోటిన్ ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారి జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుంది. ఇది తల చర్మం సహజ తేమను కూడా నిర్వహిస్తుంది.

# ఆరోగ్యానికి సూపర్ ఫుడ్స్..



నల్ల అత్తిపండ్లు: అంజీర్ తీపిగా ఉంటుంది. కానీ అందులో చక్కెర పరిమాణం చాలా తక్కువగా ఉంటుంది. ప్రోటీన్, ఫైబర్ వంటి పోషకాలు అధికంగా ఉండే నల్ల అత్తి పండ్లను తినాలని వైద్యులు కూడా సూచిస్తారు. మీరు ప్రతిరోజూ రెండు నల్ల అత్తి పండ్లను రాత్రి నానబెట్టి, ఉదయం పరగడుపున తింటే చాలా మంచిది. నల్ల వెల్లుల్లి: బ్లాక్ వెల్లుల్లి రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. దీంతోపాటు ఈ వెల్లుల్లి గుండెకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది యాంటీ బాక్టీరియల్, క్రిమినాశక లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది అనేక ఇతర వ్యాధుల నుండి మనల్ని సురక్షితంగా ఉంచుతుంది. మినుములు: ప్రోటీన్ లోపాన్ని అధిగమించడానికి మినుములు తీసుకోవడం మంచిది. వీటిలో కార్బోహైడ్రేట్లు, విటమిన్ దీ6, పొటాషియం, కాల్షియం ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. మినుములు తినడం వల్ల గుండెతో పాటు నాడీ వ్యవస్థకు కూడా మేలు కలుగుతుంది. నల్ల ఎండుద్రాక్ష: ఎండుద్రాక్షల్లో ప్రోటీన్, పిండి పదార్థాలు, ఫైబర్, చక్కెర, కాల్షియం, సోడియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ మరియు విటమిన్ సి వంటి అనేక పోషకాలు ఇందులో పుష్కలంగా లభిస్తాయి. ద్రాక్షలు గుండె, బిపి, ఎముకలు, ఉదరం, జుట్టు, చర్మానికి, రక్తహీనతకు కూడా ఇది మేలు చేస్తుంది. బ్లాక్ రైస్: చాలా మంది వైట్ రైస్ తింటారు. కానీ మీరు ఎప్పుడైనా బ్లాక్ రైస్ గురించి విన్నారా.. వీటిలో పీచు, ప్రోటీన్‌తో పాటు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. బ్లాక్ రైస్ ఒత్తిడిని తగ్గిస్తుంది. బ్లాక్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం చాలా మంచిది.

# ఈ సమస్యలు ఉన్నవారు జామకాయ అసలు తినొద్దు?



జామకాయ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన రోగనిరోధక శక్తిని పెంచడానికి, గుండె ఆరోగ్యాన్ని కాపాడటానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడతాయి. అయితే ఈ పండు ఎంత ఆరోగ్యకరమైనదైనా, కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనిని తినకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పేగు సమస్యలు ఉన్నవారు: జామకాయలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మంచిదే అయినప్పటికీ, పేగు సమస్యలు లేదా గ్యాస్, విరేచనాలు వంటి కడుపు సమస్యలతో బాధపడేవారికి ఇది మరింత ఇబ్బంది కలిగించవచ్చు. ఒక అధ్యయనం ప్రకారం.. అధిక ఫైబర్ కంటెంట్ ఈ సమస్యలను పెంచే అవకాశం ఉంది. కాబట్టి పేగు సమస్యలు ఉన్నవారు జామకాయ తినకూడదు. కిడ్నీ సమస్యలు ఉన్నవారు: కిడ్నీ ఫౌండేషన్ ప్రకారం.. జామకాయలో అధికంగా ఉండే పొటాషియం మూత్రపిండాల సమస్యలను తీవ్రతరం చేయవచ్చు. అందువల్ల, మూత్రపిండాల వ్యాధులతో బాధపడేవారు జామకాయను ఎక్కువగా తినకుండా ఉండటం మంచిది. ఎలా తినాలి?: ఆరోగ్య నిపుణుల సలహా ప్రకారం.. రోజుకు ఒక పండిన జామకాయను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. జామకాయను ఓట్స్ లేదా పెరుగుతో కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మరింత మెరుగుపడుతుంది. ఒకవేళ మీరు జామకాయకు బదులుగా మరొక పండు తినాలని అనుకుంటే, బొప్పాయిని ఎంచుకోవచ్చు. ఇందులో కూడా ఫైబర్, విటమిన్ సి వంటి పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. జామకాయ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. గర్భిణీ స్త్రీలకు ఫోలిక్ యాసిడ్ శిశువు నాడీ వ్యవస్థ అభివృద్ధికి సహాయపడుతుంది. కానీ లాభాలతో పాటు కొన్ని నష్టాలు కూడా ఉంటాయి. మీకు ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే, దీనిని తినే ముందు వైద్య నిపుణులను సంప్రదించడం చాలా ముఖ్యం.

# ఖాళీ కడుపుతో మెంతి నీళ్లు తాగుతున్నారా?



మంచి ఆరోగ్యానికి మెంతులు చేసే అంతా ఇంతా కాదు.. మెంతుల్లోని ఫైబర్, ప్రోటీన్, ఐరన్, కాల్షియం, సోడియం, పొటాషియం, విటమిన్-డి, విటమిన్- సి వంటి పోషకాలు మనకు అనేక ఆరోగ్య సమస్యలను దూరం చేస్తాయి. మెంతుల్లోని కొన్ని సమ్మేళనాలు ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తాయి. రక్తంలో చక్కెర నియంత్రణ సహజంగానే సాధ్యమవుతుంది. అంతేకాకుండా, దీనిలోని కరిగే ఫైబర్ చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. ఇది భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నిరోధించవచ్చు. అయితే అయితే వరుసగా రెండు వారాల పాటు మెంతులు తింటే ఏమవుతుందో ఇప్పుడు తెలుసుకుందాం. బరువు నియంత్రణ: మెంతి నీరు జీర్ణవ్యవస్థకు చాలా మంచిది. ఇందులో ఉండే అధిక ఫైబర్ కంటెంట్ త్వరగా కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. అందువలన ఇది ఆకలిని తగ్గిస్తుంది. ఇది బరువు నియంత్రణలో సహాయపడుతుంది. ఈ నీరు మలబద్ధకం, కడుపు నొప్పి, ఆమ్లత్వం వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యం: మెంతి నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలు తగ్గుతాయి. ఇది రక్తపోటును నియంత్రించడంలో, రక్త ప్రసరణను మెరుగుపరచడంలో, ధమనులలో ఫలకం ఏర్పడకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. మెరిసే చర్మం: మెంతి నీరు చర్మం, జుట్టు ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు చర్మపు రంగును మెరుగుపరుస్తాయి. మొటిమలు, మచ్చలను తగ్గిస్తాయి. ఇది సహజమైన మెరుపును ఇస్తుంది. అంతేకాకుండా, ఇది చుండ్రును తగ్గిస్తుంది. తలలోని చర్మ ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: మెంతి నీరు రోగనిరోధక శక్తిని పెంచడానికి కూడా ఉపయోగపడుతుంది. ఇందులో ఉండే ఫైటోఈస్ట్రోజెన్లు హార్మోన్ల హెచ్చుతగ్గులను నియంత్రించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా, ఫ్లేవనాయిడ్లు, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల, మెంతి నీరు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరాన్ని

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా వినాయక వ్రత ఉత్సవం



**కరీంనగర్ :** విఘ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు చాలా పవిత్రమైన మని ఆనందాన్ని కలిగిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకులు డాక్టర్ వి.వనజానరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పండుగ మాతవరణాన్ని తలపించే విధంగా ఏర్పాటు చేసినటువంటి శ్రీ వినాయక వ్రత ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని చేసి అట్టహాసంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రేమకు ప్రతీక, సోదర భావానికి నిర్వచనం అయిన విఘ్నేశ్వరుడిని అన్నివేళల్లో పూజించడం చాలా శ్రేయస్కరమని శుభఫలాలు ఇస్తాయని వారు అభిప్రాయపడ్డారు విఘ్నేశ్వరుడు ముల్లోకాలకు అధిపతి అని ఏ పూజ ప్రారంభించిన గాని గణపతి పూజ ప్రారంభంలో నిర్వహించడం, మొట్టమొదటగా ఆరాధించడం గణపతి యొక్క విశిష్టతను మనకు తెలియజేస్తున్నదని వారు తెలియజేశారు. వినాయకుని జన్మదిన ఈ వేడుకలను ఆకాశమే హద్దుగా అన్నట్టుగా మన దేశంలోనే కాకుండా విదేశాల్లో సైతం చాలా శోభయమానంగా కుటుంబ సభ్యుల నడుమ నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయమని వారు చెప్పారు. తొమ్మిది రోజులపాటు స్వామివారి ఉత్సవాలు వివిధ రకాల పూజలతో స్వామివారిని కొలుస్తూ వివిధ రకాల ద్రవ్యాలతో సైతం స్వామివారిని పూజించడం గొప్ప విషయం అని వారు తెలిపారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు రాగానే యువతలో ఒక రకమైనటువంటి ఉత్సాహం ఏర్పడుతుందని ముఖ్యంగా యువత వేడుకలను చాలా ఐక్యతతో ప్రేమ - భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని చెప్పారు. మన దేశంలో ముంబైలో, మన రాష్ట్ర రాజధాని హైదరాబాద్లో సైతం ఈ వేడుకలు ఆకాశమే హద్దుగా అన్నట్టుగా నిర్వహిస్తారని వారు చెప్పారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకొని తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నెరవేర్చే విధంగా ముందుకు పయనించి సమాజానికి దిక్సూచి గా ఉండాలని వారు సూచించారు. విద్యాసంస్థల్లో ఈ సాంప్రదాయాన్ని కొనసాగించడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని ఈ సంవత్సరం సైతం విద్యార్థుల నడుమ ఉత్సవాలను చాలా శోభయమానంగా నిర్వహించడం భావిస్తున్నామని చెప్పారు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి గణేశుని చరిత్ర, నవరాత్రి ఉత్సవాల వైభవం నాటికలు చాలా ఆకట్టుకున్నాయి ప్రాంగణాన్ని శోభయమానంగా అలంకరించి పండుగ వాతావరణ అని రెట్టింపు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతో వైద్య సేవలు అందించాలి

**ప్రైవేట్ ఆస్పత్రులు నిబంధనలు పాటించాలి**

**సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ :** ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు ఎవరైనా సేవా దృక్పథంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం ప్రైవేట్ ఆసుపత్రిల నిర్వాహకులకు "క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, పి.ఎన్.డి.టి చట్టం"పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర మార్గాలు, లిఫ్టులు ఉన్నచోట అదనపు మెట్ల మార్గాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. 10 మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉంటే ఐసీసీ కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రైవేటు అంబులెన్సును వారి ఆసుపత్రుల్లోనే నిలుపుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద నిలిపితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మున్సిపల్ శాఖకు చెల్లించాల్సిన ఆస్తి పనులను విధిగా చెల్లించాలని అన్నారు. సిజేరియన్ కాన్పులలో కరీంనగర్ ముందుండడం బాధాకరమైన విషయమని అన్నారు. అనవసరంగా సిజేరియన్లు చేయకూడదని, సాధ్యమైనంత వరకు నార్మల్ డెలివరీలకు ప్రయత్నించాలని సూచించారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలు వంటివి వెలుగు చూస్తే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సాధారణ డెలివరీలలో ప్రభుత్వ ఆసుపత్రులు ముందు వరుసలో ఉన్నాయని తెలిపారు. గత ఏడాదిన్నర కాలంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 12 శాతం డెలివరీలు పెరిగాయని తెలిపారు. ప్రతినెలా ఆన్లైన్లో సమర్పించాల్సిన ఓపి, ఐపి తదితర నివేదికలను 5వ తేదీ లోపు సమర్పించాలని అన్నారు. అన్ని ప్రైవేట్ హాస్పిటలోనూ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య సేవలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఉచితంగా లభించే మందుల వివరాలు డిస్ప్లే చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నరేష్, ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వాహకులు, వైద్యులు పాల్గొన్నారు.

# విదేశాల్లో ఉపాధికి భరోసాగా టామ్ కామ్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి :** విదేశాల్లో ఉపాధికి భరోసాగా టామ్ కామ్ పని చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో టామ్ కామ్ కోర్సుల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ టామ్ కామ్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని, దీని ద్వారా విదేశాలలో సరైన ఉపాధి అవకాశాలు మన యువతకు అందించడం జరుగుతుందని అన్నారు. టామ్ కామ్ సంస్థ విదేశీ నియామక దారులతో అనుసంధానం చేసి అవసరమైన డాక్యుమెంటేష న్, ప్లేస్మెంట్ శిక్షణ వంటి సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా అందే ఉపాధి అవకాశాలు, వాటికి కావాల్సిన నైపుణ్యం, విద్యార్హతలు, అందే ఆదాయం, అక్కడ వసతి ఇతర వివరాలు సంపూర్ణంగా విద్యార్థులు తెలుసుకోవాలని, తమకు ఉన్న ప్రతి సందేహాన్ని ట్రైనర్ల నుంచి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (?14?16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ ( ?32.76? 34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ ? ఫిట్టర్ / ఎలక్ట్రిషియ న్ / సర్వీస్ టెక్నీషియన్ ( ?6?10 లక్షలు వార్షిక ప్యాకేజ్) గ్రీస్ ? హౌస్కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (?12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. విదేశీ ఉద్యోగ అవకాశాలను అంది పుచ్చుకునేందుకు ఆసక్తి గల యువతీ యువకులు తమ రెస్యూమ్ ను టామ్ కామ్ సంస్థ కు పంపి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు. విదేశాలలో ఉపాధి పొందేందుకు ఆసక్తిగల పెద్దపెల్లి జిల్లా నిరుద్యోగ యువతీ యువకులకు డాక్యుమెంటేషన్, ప్లేస్మెంట్, శిక్షణ కోసం అవసరమయ్యే ఖర్చులో 20 శాతం వరకు పెద్దపల్లి జిల్లా యంత్రాంగం నుంచి సబ్సిడీగా అందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. టామ్ కామ్ సంస్థ అందించే వివిధ కోర్సులు ఉపాధి అవకాశాలపై యువత సంపూర్ణ అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు టామ్ కామ్ సంస్థ అందించే విదేశీ ఉద్యోగ అవకాశాలు తదితర అంశాలపై ట్రెయినర్లు సంపూర్ణ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టామ్కామ్ మేనేజర్ ఎస్. షబ్నా, జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు, జిల్లా పరిశ్రమల అధికారి ఏ.కీర్తి కాంత్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరాభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నగర్ మాజీ డిప్యూటీ మేయర్.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుభాష్ చందర్జీ విమర్శించారు. గతంలో బీఆర్ ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాల పుణ్యమా అని గ్రేటర్ సమస్యలతో విలవిలలాడు తోందన్నారు. సైదాబాద్ లో ఆయన మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్లోని ప్రజా సమస్యలు, నగర అభివృద్ధి అంశాలపై భాజపా ఆధ్వర్యంలో సచివాలయం ఎదుట నిరసన చేపడితే, రాష్ట్ర ప్రభుత్వానికి భయం ఎందుకని ప్రశ్నించారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావుతోపాటు నాయకులను అరెస్టులు, హౌస్ అరెస్టులు చేయడం అప్రజాస్వామిక మని ఆగ్రహం వ్యక్తం చేశారు. "హైదరాబాద్ అంటే హైటెక్ సి గచ్చిబౌలి మాత్రమే కాదు. అసలైన హైదరాబాద్ అభివృద్ధిని కాంగ్రెస్ నిర్లక్ష్యం చేస్తోంది. రియల్ ఎస్టేట్ వ్యాపారమున్న చోటే ప్రభుత్వం ఖర్చు చేస్తోందని ఆరోపించారు. నేడు రాజధానిలో ఏ ప్రధాన రహదారిపైకెళ్లి చూసినా వీధి దీపాలు కనిపించవు. రాష్ట్ర ప్రభుత్వం వీధి దీపాలు కొనలేని దుస్థితిలో ఉందన్నారు.. నగరంలో మౌలి సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే కదా ప్రశ్నించారు. బీజేపీ ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తుందని హెచ్చరించారు




## కుక్కల దాడి...

## 11 నెలల బాలుడికి తీవ్ర గాయాలు



**భద్రాద్రి కొత్తగూడెం :** పినపాక మండలం వెంకట్రావుపేట గ్రామంలో సోమవారం రాత్రి వీధి కుక్కల దాడిలో 11 నెలల చిన్నారికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంకట్రావుపేట గ్రామానికి చెందిన సౌందపు ఈశన్విక్ వీధిలోకి రాగా పిచ్చికుక్క విచక్షణారహితంగా దాడి చేసింది. ఇంటి వరండాలో ఉంచి తల్లి ఇంటి పని చేసుకుంటుండగా పిచ్చి కుక్క వచ్చి దాడి చేసినట్లుతండ్రి సంతోష్, తల్లి వెన్నెల తెలిపారు. బాబును హుటాహుటిన మణుగూరు అక్కడి నుంచి భద్రాచలం తరలించి వైద్య సేవలు అందిస్తున్నట్లు తల్లిదండ్రులు మంగళవారం తెలిపారు . వీధి కుక్కలను అరికట్టాలని తల్లిదండ్రులు అధికారులను వేడుకుంటున్నారు. తమ కుమారుడు జరిగిన ఘటన మరొక ఇంట్లో జరగకూడదని ఆవేదన వ్యక్తం చేశారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట విరుద్ధం

## డాక్టర్ కళావతి బాయి




**ఖమ్మం :** గర్భస్థ లింగ నిర్ధారణ చట్ట విరుద్ధమని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు. కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం గర్భస్థ పూర్వ, గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం పరిధి జిల్లా అడ్వైజరి కమిటి సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న స్కానింగ్ సెంటర్లలో జరిగే ప్రతి స్కానింగ్ కు సంబంధించి ఫారం ఎఫ్ రూపొందించి ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు ఖమ్మం జిల్లాలో జరిగే ప్రసవాలలో వెయ్యి మంది మగ పిల్లలకు 988 మంది ఆడ పిల్లలు జన్మిస్తున్నారని, గర్భస్థ శిశువుగా ఉన్నప్పుడు స్త్రీ, పురుష లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లయితే పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, అందుకు ప్రోత్సహించిన వారికి చట్టప్రకారం మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, పది వేలు జరిమాన విధించబడుతుందని,అలాగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ అరికట్టుటకు ప్రతి నెల స్కానింగ్ సెంటర్లను తనిఖీలు చేస్తునమాని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో జరుగుతున్న అబార్షన్ కేసులను సైతం స్టడీ చేసి ఎక్కడైనా లింగ నిర్ధారణ కారణంగా అబార్షన్ జరిగిందా అని పరిశీలించాలని డిఎంహెచ్ఓ తెలిపారు. అధికంగా స్కానింగ్ జరిగే ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు లింగ నిర్ధారణ చేయకుండా ఉండే విధంగా చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని, లింగ నిష్పత్తి సమానమయ్యే దిశగా కృషి చేయాలని అన్నారుజిల్లా సంక్షేమ శాఖ ద్వారా ప్రజల్లో ఆడపిల్ల అదృష్టమనే అవగాహనతో పాటు ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. పోస్టర్లు, కరపత్రాల ద్వారా చట్టం పై అవగాహన, ఆడపిల్లలు మగపిల్లలతో సమానమేనని, అవకాశం ఇస్తే అన్ని రంగాల్లో రాణిస్తారనే భావన వారిలో కల్పించాలని విస్తృత ప్రచారం చేయాలని,గర్భిణీ లపై అంగన్వాడీ, ఆశా లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కువగా 5, 6 వ నెలల్లో అబార్షన్ లకు అవకాశం ఉంటుందని, వీరు పరీక్షలకు వచ్చేలా ఫాలో అప్ చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, పీవో ఎంసిహెచ్ డా. చందు నాయక్, పీవో ఎన్సివి డా. పి. వెంకట రమణ, ఏడి కె. శ్రీనివాసరావు, డిఎంసి ఎస్డీ. సమ్రీన్, జాగృతి ఎన్జిఓ ఎం. కుముదిని తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్వానంగా మారిన 4 కోట్ల ఫంక్షన్ హాల్

## ఎమ్మెల్యే మాధవరం

**హైదరాబాద్ :** జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యంతో నాలుగు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఫంక్షన్ హాల్ పరిస్థితి అధ్వానంగా మారిందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా కేపి.హెచ్.బి కాలనీ లోని 4వ ఫేజ్ లో ఏర్పాటుచేసిన జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ను అధికారులు పట్టించుకోకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని విమర్శించారు. నేడు స్థానిక కార్పొరేటర్ శ్రీనివాసరావు తో కలిసి ఫంక్షన్ హాల్ ను సందర్శించి ప్రస్తుత పరిస్థితిని పరిశీలించారు. జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ తో పాటు అధికారులకు నెల రోజుల పాటు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వీటికి పునరుద్ధరణ పైన గడువును విధించారు లేదంటే జిహెచ్ఎంసి కార్యాలయాన్ని మూసేస్తామని అధికారులను హెచ్చరించారు. హౌసింగ్ బోర్డ్ లో ఉన్న భూములను అమ్ముకోవడం తప్ప అభివృద్ధి చేసేది ఏమీ లేదని ఉన్న వాటిని కూడా గాలికి వదిలేస్తున్నారని ఆక్షేపించారు.

## పటాన్ చెరులో ఉచిత గణపతి విగ్రహాల పంపిణీ

**సంగారెడ్డి :** పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గాంధీ పార్క్ సమీపంలో జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు వినాయక ప్రతిమలను పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ తప్పనిసరిగా మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలను పూజించడం ద్వారా చెరువులను కాలుష్యం నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ కార్యాయలయాన్ని తరలించ వద్దు


**రంగారెడ్డి :** ఇటిగ్రేటెట్ కార్యాలయాల పేరుతో ప్రజలకు అందుబాటులో ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయాలను తరలించవద్దని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి బిఆర్ఆర్ నాయకులతో కలిసి మంచిరెడ్డి కిషన్ రెడ్డి వినతిపత్రం అందజేసారు. ఇబ్రహీంపట్నం రిజిస్ట్రేషన్ కార్యాలయంను మంఖలకు తరలిస్తే ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల, మాడుగుల మండల ప్రజలకు అసౌకర్యలకు గురవుతని, సబ్ రిజిస్ట్రేర్ కార్యాలను తరలింపు నిర్ణయాన్ని ఉపసమరించుకోవాలని మంచిరెడ్డి కిషన్ రెడ్డి కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పెయిల్ అయిందని, ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారంటిల హమీలు ఎక్కడని ప్రశ్నించారు.

## టీకాలతో ఆరోగ్య రక్షణ

**హైదరాబాద్ :** జైడస్ లైఫ్ సైన్సెస్ సంస్థ ఆధ్వర్యంలో ఆధునికీకరించిన ఇన్ఫ్లుయెంజా టీకా మార్గద ర్శకాలపై హైదరాబాద్ బంజారాహిల్స్ లోని లీలా హోటల్లో 'ది చేంజింగ్ ఫేస్ ఆఫ్ ఇన్ఫ్లుయెంజా ఈజ్ ఇండియా రెడీ టు కోప్ విత్ ఇట్' అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్ ఫ్లుయంజా వైరస్ బారిన పడకుండా ప్రతి ఒక్కరూ ఏడాది ఒక సారి టీకాలు వేయించుకోవాలని వైద్యులు తెలిపారు. జైడస్ లైఫ్ సైన్సెస్ అధ్వర్యంలో ఇంఫ్లుయంజా వైరస్ లక్షణాలు,ఎలా వ్యాపిస్తుంది...రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య నిపుణులు అవగాహన కల్పించారు.

# బిజినెస్

## దూకుడు పెంచిన యాపిల్ కంపెనీ




ఇండియాలో యాపిల్ ఫోన్ల తయారీని నిలిపివేయాలని ఒక వైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఆ కంపెనీకి ఒత్తిడి వస్తున్నా.. యాపిల్ కంపెనీ మాత్రం భారత్‌లో తన కార్యకలాపాలను మరింత దూకుడుగా విస్తరిస్తోంది.తాజాగా మన దేశంలో నాలుగో స్టోర్‌ను ప్రారంభించనున్నట్లు యాపిల్ కంపెనీ తెలిపింది. భారత్‌లో తయారీ, విక్రయ కార్యకలాపాలను వేగంగా విస్తరిస్తున్న యాపిల్ నాలుగో యాపిల్ స్టోర్‌ను ఏర్పాటుచేయను న్నట్లు మంగళవారం ప్రకటించింది. మహారాష్ట్రలోని పుణెకు చెందిన కొరెగావ్ పార్క్‌లో సెప్టెంబర్ 4న దీనిని ప్రారంభించనుంది.అలాగే స్టోర్‌కు సంబంధించిన గ్రాఫిక్స్‌ను కూడా విడుదల చేసింది. బెంగళూరులోని స్టోర్ మాదిరిగానే పుణెలోని స్టోర్‌ను కూడా నెమలి కళాకృతితో తీర్చిదిద్దారు. ఈ స్టోర్ 10వేల చదరపు అడుగుల వైశాల్యంలో విస్తరించి ఉంటుందని సమాచారం. కొత్త ఐఫోన్ 17 లాంచ్ కానున్న నేపథ్యంలో ఈ ప్రారంభంపై ప్రకటన వచ్చింది. ఇప్పటికే ముంబయి, దిల్లీ, బెంగళూరులో స్టోర్లు ఉన్నాయి. భారత్‌లో వ్యాపార వృద్ధికి ఇంకా భారీ అవకాశాలు న్నాయని గతంలో వ్యాఖ్యానించిన యాపిల్ సీఈఓ టిమ్‌కుక్.. అందుకు అనుగుణంగా దేశంలో నాలుగు రిటైల్ స్టోర్లు నెలకొల్పు తామని చెప్పిన సంగతి తెలిసిందే. త్వరలో విడుదల కాబోయే ఐఫోన్ 17 మోడళ్లన్నింటినీ దేశంలోనే తయారుచేయాలని యాపిల్ కంపెనీ నిర్ణయించింది. చైనా మీద ఆధారపడడాన్ని తగ్గించి, అమెరికాకు ఎగుమతులపై టారిఫ్ రిస్క్‌లను తప్పించుకోవడానికి యాపిల్ ఈ వ్యూహాత్మక ఆలోచన చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే భారత్ నుంచి అమెరికాకు ఐఫోన్ ఎగుమతులు గణనీయంగా పెరిగాయి. యాపిల్ రాబోయే అన్ని ఐఫోన్ 17 మోడళ్లను భారత్‌లోని ఐదు ప్లాంట్లలో చేపట్టనుంది.

## ట్రంప్ అదనపు సుంకాల ఎఫెక్ట్..

## భారీ నష్టాల్లో సూచీలు




దేశీయ మార్కెట్లు భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. అమెరికా విధించిన అదనపు సుంకాల విషయంలో ఎలాంటి మినహాయింపు లేకపోవడం మన సూచీలపై ప్రభావం చూపిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు నష్టాలకు కారణమవుతున్నాయి. ఉదయం 9.30 గంటల సమయంలో సెన్సెక్స్ 600 పాయింట్లు నష్టపోయి 81,036 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 181 పాయింట్లు క్షీణించి 24,788 వద్ద కొనసాగుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 87.83గా ఉంది. నిఫ్టీ సూచీలో బజాజ్ ఆటో, హెచ్‌యూఎల్, హీరో మోటార్‌కార్ప్ షేర్లు లాభాల్లో ఉండగా.. టాటా స్టీల్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా మోటార్స్, సిప్లా స్టాక్స్ నష్టాల్లో కొనసాగుతున్నాయి. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన అదనపు సుంకాలు మరికొన్ని గంటల్లో అమల్లోకి రానున్నాయి. దీనిపై అమెరికా తాజాగా న్యూదిల్లీకి అధికారికంగా నోటీసులు పంపించింది. అగ్రరాజ్య కాలమానం ప్రకారం ఆగస్టు 27వ తేదీ ప్రారంభమయ్యే అర్ధరాత్రి 12.01 గంటల నుంచి (అంటే భారత కాలమానం ప్రకారం ఆగస్టు 27 ఉదయం 10 గంటల ప్రాంతంలో) ఈ అదనపు సుంకాలు అమల్లోకి వస్తాయని స్పష్టంచేసింది. ఆ సమయం తర్వాత నుంచి అమెరికాలోకి ప్రవేశించే భారత ఉత్పత్తులకు ఈ టారిఫ్‌లు వర్తిస్తాయని వెల్లడించింది. నిన్న అమెరికా మార్కెట్లు నష్టాల్లో ముగియగా.. నేటి ట్రేడింగ్‌లో ఆసియా మార్కెట్ల పైనా ఆ ప్రభావం కనిపిస్తోంది. ఫెడ్ గవర్నర్ లిసాకుక్‌ను ట్రంప్ తొలగించడమే ఇందుకు కారణం.

## పాతికేళ్ల హ్యుందాయ్

# గర్వాన్ని అణిచేసిన మహీంద్రా

పొట్టోడిని పొడుగోడు కొడితే.. పొడుగోడిని పోచమ్మ కొడుతుంది.. ఈ సామెత హ్యుందాయ్ అనే కొరియా కార్ల కంపెనీకి వాస్తవంలో తెలిసి వచ్చింది. గడచిన 25 సంవత్సరాలుగా హ్యుందాయ్ కంపెనీ కార్ల తయారీలో మనదేశంలో తిరుగులేని స్థానంలో ఉంది. వెర్నా నుంచి మొదలు పెడితే క్రెటా వరకు హ్యుందాయ్ అద్భుతమైన మోడల్స్ తీసుకొచ్చి భారతీయ మార్కెట్ లో కీలక శక్తిగా ఆవిర్భవించింది. 25 సంవత్సరాలుగా తన అప్రతిహత ప్రయాణాన్ని కొనసాగించిన హ్యుందాయ్ కి దేశీయ ఆటోమొబైల్ దిగ్గజ సంస్థ మహీంద్రా దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది.. ఫైనాన్షియల్ ఎక్స్ప్రెస్ నివేదించిన సమాచారం ప్రకారం జనవరి నుంచి జూలై అమ్మకాలలో కొరియన్ కంపెనీ కంటే మహీంద్రా 21, 283 ఎక్కువ వాహనాలను విక్రయించింది. ఈ ఏడాది 351,065 వాహనాలను మహీంద్రా విక్రయించింది.. హ్యుందాయ్ ఇదే సమయంలో 329,782 యూనిట్లు విక్రయించింది. బలమైన మార్కెట్.. విస్తృతమైన వినియోగదారుల నమ్మకం.. భవిష్యత్తు అవసరాల ను ముందుగానే పసిగట్టి వాహనాలలో ప్రవేశపెట్టడం వంటి చర్యల ద్వారా మహీంద్రా గణనీయమైన వృద్ధిని సాధించింది. గత ఏడాది ఇదే కాలంలో మహీంద్రా రెండు లక్షల పైగా వాహనాలను విక్రయించింది. అదే సమయంలో హ్యుందాయ్ 358,785 వాహనాలను విక్రయించింది. కానీ ఈ ఏడాది మహీంద్రా 291, 971 వాహనాల నుంచి 351,065 వాహనాలను విక్రయించి తన వృద్ధిని 20.2 శాతానికి పెంచుకుంది. హ్యుందాయ్ అమ్మకాలు 358,785 నుంచి




329,782 కు పడిపోయాయి. వృద్ధి కూడా 8.1 శాతానికి తగ్గింది. హ్యుందాయ్ మందగమనానికి ప్రధాన కారణం అది క్రెటా అనే మోడల్ మీద అతిగా ఆధారపడటమే. మహీంద్రా విజయానికి ఎక్స్ యూ వీ 3 ఎక్స్ ఓ, థార్, రాక్స్, స్కార్పియో, స్కార్పియో ఎన్, బీఈ 6, ఎక్స్ ఈ వీ 9ఎ వంటి మోడల్స్ కారణం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమేటివ్ మ్యానుఫ్యాక్చరర్స్ వెల్లడించిన సమాచారం ప్రకారం క్రేటా అమ్మకాలు 20% పెరిగాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో 162, 773 నుంచి 2025 ఆర్థిక సంవత్సరానికి 194,871 వాహనాలు అమ్ముడుపోయాయి. ఐ టెన్ నియోస్, ఐ20, ఆరా, ఎక్స్ టర్, వెన్యూ, వెర్నా, అల్కాజర్, టక్సన్, ఐయోనిక్ 5 వంటి కార్ల అమ్మకాలు 10 శాతం తగ్గాయి. 451,948 యూనిట్ల నుంచి 403,795 కు పడిపోయాయి. మరోవైపు మహీంద్రా తన ఐస్, ఈవీ మోడల్స్ తో ఆటోమొబైల్ మార్కెట్లో దూసుకుపోతోంది. వచ్చే రోజుల్లో మరో కొత్త మోడల్స్ ను పరిచయం చేయనుంది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్, మే, జూన్, జూలై నెలల్లో హ్యుందాయ్ ని విక్రయాల పరంగా మహీంద్రా అధిగమించింది. ఈ ఏడాది ఇప్పటివరకు మారుతి సుజుకి మొదటి స్థానంలో ఉంది. దాని అమ్మకాలు 1.9 శాతానికి పడిపోయినప్పటికీ 1,036,368 నుంచి 1,016,481 యూనిట్లకు తగ్గింది. హ్యుందాయ్ తర్వాత టాటా మోటార్స్ నాలుగు స్థానాల్లో ఉంది.. 1998 %-% 99 లో హ్యుందాయ్ శాంత్రో అనే మోడల్ తో ఇండియాలోకి ప్రవేశించింది 2000 సంవత్సరం నాటికి టాటా మోటార్స్ ను అధిగమించింది. మారుతి సుజుకి తర్వాత మన దేశంలో అతిపెద్ద కార్ల తయారీ సంస్థగా ఎదిగింది. 2024 వరకు హ్యుందాయ్ తన ప్రయాణాన్ని సాగించింది.

# ట్రంప్ టారిఫ్ దాడిపై ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు

భారత ఎగుమతులపై అమెరికా ప్రకటించిన 50 శాతం సుంకాలు రేపటి నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. ముంబైలో జరిగిన ఖీ×జజ×-×దీూ వార్షిక బ్యాంకింగ్ సమావేశంలో ఘఖఅయిఖ౦ ఖీఝశ్రీష్ట్రశేతీఖ మాట్లాడుతూ.. ట్రంప్ సుంకాలతో భారత ఆర్థిక వృద్ధి మందగించే ప్రమాదం ఉన్నప్పటికీ, అవసరమైతే కేంద్ర బ్యాంకు ముందుకు వచ్చి వృద్ధికి, ప్రభావిత రంగాలకు మద్దతు ఇచ్చే చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఆర్థిక వ్యవస్థ వృద్ధికి, ముఖ్యంగా ప్రభావిత రంగాలకు మద్దతు ఇవ్వడానికి =దీ× ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. అవసరమైతే మేము వెనుకడుగు వేయమని తెలిపారు. బ్యాంకింగ్ వ్యవస్థలో తగినంత ద్రవ్యత అందుబాటులో ఉందని.. అవసరమైతే మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు. పెట్టుబడులను ఇతోధికం చేసేందుకు బ్యాంక్‌లు, కార్పొరేట్లు కలిసి రావాలని ఆర్బీఐ గవర్నర్ పిలుపునిచ్చారు. త్వరలోనే బాసెల్-3 నిబంధనలను అమల్లోకి తెస్తామని గవర్నర్ తెలిపారు. అందరికీ ఆర్థిక సేవలను మరింత విస్తృతం చేయడం, చిన్న వ్యాపారులకూ రుణ సాయాన్ని మరింతగా దగ్గర చేయడం, కస్టమర్ సేవల నాణ్యతను ఇంకా పెంచడం తమ ప్రాధాన్యతలని సంజయ్ మల్హోత్రా అన్నారు. 45 శాతం ఎగుమతులు టారిఫ్ పరిధికి బయట ఉన్నాయి. మిగిలిన 55 శాతంవస్తువులు మాత్రమే అమెరికా సుంకాల ప్రభావాన్ని ఎదుర్కొంటాయని తెలిపారు.




ఇందులో రత్నాలు-ఆభరణాలు, వస్త్రాలు, దుస్తులు, తోలు ఉత్పత్తులు, మీవీజు లు ఎక్కువగా ఒత్తిడిని ఎదుర్కొంటాయని మల్హోత్రా హెచ్చరించారు. ముఖ్యంగా కార్మిక ఆధారిత పరిశ్రమలు అయిన వస్త్రాలు, పాదరక్షల రంగం దెబ్బతినే అవకాశం ఉందని భారత ప్రభుత్వం కూడా అంచనా వేసింది. ఇప్పటికే ఈ రంగాల ప్రతినిధులు, ఎగుమతి ప్రమోషన్ కౌన్సిల్‌లతో చర్చలు జరిపినట్లు సంజయ్ తెలిపారు.

## మరోసారి విధ్వంసం సృష్టించిన సంజూ శాంసన్..

# ఆసియా కప్‌కు ముందు మహోగ్రరూపం

ఆసియా కప్ 2025 ప్రారంభానికి ముందు టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్ అరివీర భయంకరమైన ఫామ్‌లో ఉన్నాడు. తన సొంత రాష్ట్రం కేరళలో జరుగుతున్న టీ20 లీగ్‌లో వరుస విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో చెలరేగిపోతున్నాడు. ఈ టోర్నీలో తానాడిన తొలి మ్యాచ్‌లోనే మెరుపు శతకంతో (అరైస్ కొల్లాం సైలర్స్‌పై 51 బంతుల్లో 121బీ 14 ఫోర్లు, 7 సిక్సర్లు) బీభత్సం సృష్టించిన సంజూ.. తాజాగా రెండో మ్యాచ్‌లోనూ అదే తరహా విధ్వంసం కొనసాగించాడు. ఈ టోర్నీలో కొచ్చి బ్లూ టైగర్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న సంజూ.. ఇవాళ (ఆగస్ట్ 26) త్రిస్సూర్ టైటాన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో 46 బంతుల్లో 4 ఫోర్లు, 9 సిక్సర్ల సాయంతో 89 పరుగులు చేసి ఔటయ్యాడు. సంజూ ఔట్ కాగానే టైగర్స్ ఇన్నింగ్స్ పేకమేడలా కూలుతోంది. త్రిస్సూర్ బౌలర్ కే అజినాస్ సంజూను ఔట్ చేసిన తర్వాత వరుసగా మరో రెండు వికెట్లు తీసి హ్యాట్రిక్ నమోదు చేశాడు. సంజూ క్రీజ్‌లో ఉన్నంత సేపు 200 దిశగా సాగిన టైగర్స్ స్కోర్




ఒక్కసారిగా నెమ్మదించింది. 18 ఓవర్ల తర్వాత ఆ జట్టు స్కోర్ 167/7గా ఉంది. టైగర్స్ ఇన్నింగ్స్‌లో సంజూతో పాటు అతడి అన్న సాలీ శాంసన్ (6 బంతుల్లో 16బీ 2 ఫోర్లు, సిక్స్) ?కూడా మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఇదిలా ఉంటే, ఆసియా కప్ కోసం ఎంపిక చేసిన భారత జట్టులో సంజూ శాంసన్‌కు చోటు దక్కిన విషయం తెలిసిందే. అయితే తుది జట్టులో అతని స్థానంపై మాత్రం అనుమానాలు నెలకొన్నాయి. రెగ్యులర్ ఓపెనర్‌గా శుభ్‌మన్ గిల్ రీఎంట్రీ ఇవ్వడమే ఇందుకు కారణం. గిల్.. అభిషేక్ శర్మతో కలిసి ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తాడని టీమిండియా మేనేజ్‌మెంట్ సంకేతాలిచ్చింది. ఒకవేళ సంజూను తుది జట్టులో తీసుకున్నా మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు పంపే అవకాశం ఉంది. అయితే మిడిలార్డర్‌లో అతడికి అంత మంచి ట్రాక్ రికార్డు లేదు. కేరళ లీగ్‌లో ఓపెనర్‌గా సంజూ భీకర ఫామ్‌ను చూసిన తర్వాత టీమిండియా మేనేజ్‌మెంట్ మనసు మార్చుకుంటుందేమో చూడాలి.

# న్యూజిలాండ్ క్రికెట్‌కు బిగ్ షాక్

న్యూజిలాండ్ క్రికెట్ జట్టుకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే ఇద్దరు కీలక ఆటగాళ్లు గాయాల కారణంగా జట్టుకు దూరం కాగా.. తాజాగా మరో ఆటగాడు కూడా ఈ జాబితాలో చేరాడు. ఫాస్ట్ బౌలర్ విలియమ్ ఓరూర్కీ ఆటకు మూడు నెలల పాటు దూరంగా ఉండనున్నాడు. ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ న్యూజిలాండ్ క్రికెట్ మంగళవారం ప్రకటన విడుదల చేసింది. కాగా ఈనెలలో జింబాబ్వే పర్యటనలో భాగంగా తొలి టెస్టు సందర్భంగా 24 ఏళ్ల విలియమ్ గాయపడ్డాడు. అతడి వెన్ను నొప్పి దిగువ భాగంలో తీవ్రమైన నొప్పి రావడంతో.. స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత పరీక్షలు చేయించుకున్నాడు.

### కనీసం మూడు నెలలపాటు విశ్రాంతి

ఈ క్రమంలో గాయం తీవ్రత ఎక్కువగా ఉందని తేలింది. కనీసం మూడు నెలలపాటు విలియమ్‌కు విశ్రాంతి అవసరమని వైద్యులు తెలిపారు. కాగా అక్టోబరులో ఆస్ట్రేలియాతో న్యూజిలాండ్ పరిమిత ఓవర్ల సిరీస్ ఆడాల్సి ఉంది. ఆ తర్వాత ఇంగ్లండ్, వెస్టిండీస్‌లతో కూడా తలపడాల్సి ఉంది.

### గ్లెన్, ఫిన్ కూడా అవుట్

ఈ మూడు ప్రధాన సిరీస్‌లకు విలియమ్ ఓరూర్కీ దూరం కానున్నాడు. మరోవైపు.. ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ జగజ్జల్లో గాయం కారణంగా ఆస్ట్రేలియా సిరీస్ నుంచి తప్పుకొన్నాడు. ఇక ఓపెనింగ్ బ్యాటర్ ఫిన్ అలెన్ కూడా కుడికాలి పాదం నొప్పితో కనీసం మూడు నెలలపాటు విశ్రాంతి తీసుకోవాల్సిన పరిస్థితి.

### సారథికీ గాయం

ఇదిలా ఉంటే.. కివీస్ వన్డే, టీ20 క్రికెట్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ కూడా గాయపడటం గమనార్హం. గజ్జల్లో నొప్పి కారణంగా అతడు ఇటీవలే ఇంగ్లండ్ నుంచి తిరిగి వచ్చాడు. ది హండ్రెడ్ లీగ్ నుంచి అర్ధరంతంగా తప్పుకొన్నాడు. సాంట్నర్ కూడా నెలరోజుల పాటు ఆటకు దూరంగా ఉండనున్నాడు. అయితే, ఆసీస్‌తో టీ20 సిరీస్ నాటికి అతడు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

### అతడొక వరల్డ్ క్లాస్‌ప్లేయర్.. జట్టులో ఉంటాడు

ఈ విషయాల గురించి న్యూజిలాండ్ హెడ్‌కోచ్ రాబ్ వాల్టర్ మాట్లాడుతూ.. "విలియమ్ పరిస్థితి బాధాకరంగా ఉంది.




అతడు త్వరలోనే కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాం. గ్లెన్, ఫిన్ కూడా ఇప్పటికే దూరమయ్యారు. ఇటీవలి కాలంలో వీరిద్దరు టీ20 జట్టులో కీలక బ్యాటర్లుగా మారిపోయారు. కానీ దురదృష్టవశాత్తూ గాయాలు వారిని వెంటాడుతున్నాయి. మిచెల్ సాంట్నర్ ఓ వరల్డ్‌క్లాస్ ప్లేయర్. ఆటగాడిగా, కెప్టెన్‌గా అతడి నైపుణ్యాలు అమోఘం. జట్టులో అతడు ఉంటాడు. అయితే, సర్జరీ తర్వాత ఫిట్‌నెస్ ఆధారంగా మ్యాచ్ ఆడతాడా? లేదా? అన్నది తేలుతుంది" అని తెలిపాడు. మరోవైపు.. పేస్ బౌలర్ బెన్ సీర్స్ రూపంలో కివీస్‌కు శుభవార్త అందింది. పక్కటెముకల నొప్పి నుంచి అతడు కోలుకున్నాడు. కాగా గాయం వల్ల ఈ పేస్ బౌలర్ జింబాబ్వే పర్యటనకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే.

# స్పోర్ట్స్

## రోహిత్ శర్మను తప్పించడానికే బ్రాంకో టెస్ట్: టీమ్ ఇండియా మాజీ క్రికెటర్

ఇంటర్నెట్ డెస్క్:



టీమ్‌ఇండియా ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను తేల్చేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న యోయో పరీక్షతో పాటు బ్రాంకో టెస్టునూ ఇకపై బీసీసీఐ ప్రవేశ పెట్టనుంది. ఈ నిర్ణయంపై పలువురు మాజీల నుంచి మిశ్రమ స్పందనలు వచ్చాయి. అయితే టీమ్‌ఇండియా ఆటగాళ్లలో ఫిట్‌నెస్ ప్రమాణాలను పెంచడం కోసం స్ట్రెంగ్త్ అండ్ కండిషనింగ్ కోచ్ అడ్రియన్ లి రాక్స్ ఈ పరీక్షను జట్టుకు పరిచయం చేశాడు. అంటే ఇకపై ఓ ఆటగాడు పూర్తి ఫిట్‌గా ఉన్నాడని ధ్రువీకరించాలంటే అతడు యోయోతో పాటు బ్రాంకో టెస్టులోనూ పాసవ్వాల్సి ఉంటుంది. అయితే.. రోహిత్ శర్మను వన్డే జట్టు నుంచి తప్పించడానికే ఈ టెస్ట్‌ను ప్రవేశపెట్టారని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ తీవ్రమైన ఆరోపణలు చేశాడు. విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ ఇప్పటికే టీ20, టెస్ట్ క్రికెట్‌కు తమ వీడ్కోలు పలికారు. ప్రస్తుతం వీరిద్దరూ వన్డే ఫార్మాట్లోనే కొనసాగుతున్నారు. వీరు 2027 వన్డే వరల్డ్ కప్‌లో ఆడదామనుకుంటున్నారు. అయితే రోహిత్ శర్మకు బ్రాంకో టెస్ట్ పాస్ కావడం కాస్త కష్టంతో కూడుకున్న పని అని మనోజ్ తివారీ ఓ ఇంటర్వ్యూలో అభిప్రాయపడ్డాడు. 'నా ఉద్దేశం ప్రకారం 2027 వరల్డ్ కప్ ప్రణాళిక నుంచి విరాట్ కోహ్లీని పక్కకు పెట్టడం అంత సులువు కాదు. కానీ వారు రోహిత్ శర్మను తప్పించాలనుకుంటున్నారు. ఇండియన్ క్రికెట్‌లో ఏం జరుగుతుందో నేను సునిశితంగా పరిశీలిస్తున్నా. రోహిత్ శర్మను భవిష్యత్తులో వన్డే జట్టు నుంచి దూరం చేయడం కోసమే ఇటీవల బ్రాంకో టెస్ట్‌ను ప్రవేశపెట్టారు' అని మనోజ్ తివారీ ఆరోపించాడు.

### యోయోకు తోడుగా బ్రాంకో!

'మీకు తెలుసా.. బ్రాంకో టెస్ట్ అత్యంత కఠినమైన ఫిట్‌నెస్ పరీక్షల్లో ఒకటి. అయితే ఈ టెస్ట్‌ను ఇప్పుడే ఎందుకు ప్రవేశపెట్టారనేదే ప్రశ్న. కొత్త హెడ్‌కోచ్ ఈ పరీక్షను మొదటి సిరీస్ నుంచే ఎందుకు అమలు చేయలేదు? అసలు ఇది ఎవరి ఆలోచన? దీన్ని ఎవరు ప్రవేశపెట్టారు? కొన్ని రోజుల క్రితం ఈ బ్రాంకో టెస్ట్‌ను ఎవరు అమలు చేశారు? ఇవి నా దగ్గర సమాధానాలు లేని ప్రశ్నలు. కానీ రోహిత్ శర్మ తన ఫిట్‌నెస్‌పై మరింత దృష్టి పెట్టకపోతే.. ఈ టెస్ట్ పాసవడం అతడికి అంత తేలిక కాదు. ఈ బ్రాంకో టెస్ట్‌తో.. రోహిత్ శర్మను వన్డే జట్టు నుంచి తప్పిస్తారని నేను భావిస్తున్నా' అని మనోజ్ తివారీ వాపోయాడు. బ్రాంకో అంటే పరుగు పరీక్ష. ఎక్కువగా రగ్బీ ఆటగాళ్ల ఫిట్‌నెస్‌ను నిర్ణయించేందుకు ఉపయోగిస్తారు. దీని ద్వారా ప్లేయర్ల శారీరక సామర్థ్యం, వేగం, మానసిక దృఢత్వంపై ఓ అంచనాకు రావొచ్చు. ఈ పరీక్షలో ఒక ఆటగాడు విరామం లేకుండా ఆరు నిమిషాల వ్యవధిలో మొత్తంగా 1200 మీటర్ల దూరం పరుగెత్తాల్సి ఉంటుంది.




# మూవీస్




## ఓజీతో లెక్కలు సరిచేయనున్న పవన్

ఒకప్పుడు వసూళ్ల పరంగా రికార్డులు నెలకొల్పుతూ.. ఇండస్ట్రీ హిట్లు కొడుతూ టాలీవుడ్ టాప్ స్టార్లలో ఒకడిగా ఉండేవాడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్. ఖుషి, గబ్బర్ సింగ్, అత్తారింటికి దారేది లాంటి చిత్రాలు సాధించిన వసూళ్లు చూసి ఆయా సందర్భాల్లో అందరూ ఆశ్చర్యపోయారు. బాహుబలి కంటే ముందు ఇండస్ట్రీ రికార్డ్ పవన్ పేరిటే ఉంది. ఐతే రాజకీయాల్లో బిజీ అయ్యాక పవన్‌కు సినిమాల మీద ఫోకస్ తగ్గిపోయింది. సరైన కాంబినేషన్లు కుదరలేదు. ఎక్కువగా రీమేక్‌లు చేశాడు. దీంతో ఆయన సినిమాల బిజినెస్, వసూళ్ల స్థాయి పడిపోయింది. అదే సమయంలో వేరే స్టార్లు ముందుకు దూసుకెళ్లిపోయారు. వంద కోట్ల షేర్ అన్నది చాలామందికి కేక్ వాక్ అయిపోయింది. కానీ పవన్ మాత్రం ఇంకా ఆ ఘనతను అందుకోలేకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయం. గత దశాబ్ద కాలంలో ఆయన చేసిన స్ట్రెయిట్ మూవీస్ అజ్ఞాతవాసి, హరిహర వీరమల్లు డిజాస్టర్లు కాగా.. రీమేక్ మూవీస్ ఒక స్థాయికి మించి ఆడలేకపోయాయి. దీంతో వంద కోట్ల షేర్ అన్నది పవన్‌కు ఇప్పటికీ కలగానే ఉంది. కానీ ఈ కలెక్షన్ల రికార్డులు ఎప్పుడూ ఆయన దృష్టిలో ఉండలేదు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో పార్టీని నడపడానికి మాత్రమే సినిమాలు చేస్తున్నానని ఆయన చెప్పిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఐతే పవన్ కొత్త సినిమా 'ఓజీ'కి ఉన్న అనూహ్యమైన హైప్ దృష్ట్యా వంద కోట్ల షేర్ అన్నది లాంఛనమే అనడంలో సందేహం లేదు. టాక్ ఎలా ఉన్నా ఈ సినిమా వంద కోట్ల షేర్ సాధించడానికి అడ్డంకులేమీ లేనట్లే. ఐతే పవన్ ఆ ఘనతను సాధిస్తే సరిపోదు. దానికి రెట్టింపు వసూళ్లు రాబడితేనే 'ఓజీ'ని సక్సెస్ ఫుల్ సినిమాగా నిలబెట్టగలడు. ఎందుకంటే ఈ సినిమాకు బిజినెస్ ఆ రేంజిలో జరిగింది. ఓజీ నైజాం హక్కులు మాత్రమే రూ.60 కోట్లు పలకడం విశేషం. ఆంధ్రా రైట్స్ రూ.75 కోట్లు, రాయలసీమయ హక్కులు రూ.25 కోట్ల దాకా పలికినట్లు సమాచారం. ఓవర్సీస్ రైట్స్ అన్నీ కలిపితే మొత్తం బిజినెస్ లెక్క రూ.200 కోట్లకు చేరుతోంది. అంటే ఆ మేరకు 'ఓజీ' షేర్ రాబట్టాల్సి ఉంది.




## రవితేజ ఫ్యాన్స్‌కి బ్యాడ్ న్యూస్.. 'మాస్ జాతర' వాయిదా!

రవితేజ తాజా చిత్రం 'మాస్ జాతర' విడుదల వాయిదా పడుతున్నట్లు గత కొన్నాళ్లుగా సోషల్ మీడియాలో వచ్చిన పుకార్లే నిజమయ్యాయి. ఈ సినిమా రిలీజ్‌ను వాయిదా వేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. వాస్తవానికి ఈ చిత్రం ఆగస్ట్ 27న విడుదల కావాల్సింది. కానీ ఇటీవల పరిశ్రమ వ్యాప్తంగా జరిగిన సమ్మెలు మరియు కీలకమైన కంటెంట్ పూర్తి చేయడంలో ఊహించని జాప్యం కారణంగా.. సినిమాను అనుకున్న తేదీకి సకాలంలో సిద్ధం చేయలేకపోయామని నిర్మాతలు అధికారికంగా తెలిపారు. కంగారుగా సినిమాని విడుదల చేయడం కంటే.. కాస్త సమయం తీసుకొని అత్యుత్తమ చిత్రంగా మలిచి, ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని అందించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్మాతలు స్పష్టం చేశారు. మాస్ జతార చిత్రాన్ని అసలైన పండుగ సినిమాగా తీర్చిదిద్దడానికి ప్రతి విభాగం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని, ప్రస్తుతం చిత్రానికి సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని నిర్మాతలు తెలిపారు. కొత్త విడుదల తేదీ ఇంకా ఖరారు కానప్పటికీ, త్వరలోనే ప్రకటన వస్తుందని పేర్కొన్నారు. అభిమానులు నిరీక్షణకు బహుమానంగా త్వరలో ఆశ్చర్యకర కంటెంట్ రాబోతుందని నిర్మాతలు హామీ ఇచ్చారు మాస్ జాతర విషయానికొస్తే.. 'ధమాకా' వంటి హిట్ ఫిల్మ్ తర్వాత హీరో రవితేజ, హీరోయిన్ శ్రీలీల మళ్లీ జంటగా కలిసి నటిస్తున్న సినిమా ఇది. రవితేజ కెరీర్‌లోని ఈ 75వ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.



## శ్రీలీల హిందీ డెబ్యూ ఎవరితో

తెలుగులో టాప్ మోస్ట్ డిమాండ్ ఎంజాయ్ చేస్తున్న శ్రీలీల త్వరలో పరాశక్తితో తమిళంలో అడుగు పెట్టనుంది. కన్నడలో జూనియర్ ద్వారా ఆ లాంఛనం అయిపోవడంతో నెక్స్ట్ టార్గెట్ హిందీ కానుంది. తను అక్కడ రెండు సినిమాలు చేసింది. వాటిలో మొదటిది ఇబ్రహీం అలీ ఖాన్ సరసన చేసిన డైలర్. అయితే షూటింగ్ ఏ దశలో ఉందనేది ఇప్పటిదాకా ఎలాంటి అప్డేట్ లేదు. స్త్రీ లాంటి బ్లాక్ బస్టర్స్ నిర్మించిన మాడాక్ ఫిలిమ్స్ దీనికి నిర్మాత. ట్విస్ట్ ఏంటంటే డైలర్ ని నేరుగా ఓటిటి రిలీజ్ చేయాలనే ఆలోచనలో నిర్మాణ సంస్థ ఉందని ముంబై టాక్. అధికారిక ప్రకటన రాలేదు కానీ టాక్స్ బలంగా ఉన్నాయి. డైలర్ కన్నా ఎక్కువగా శ్రీలీల ఆశలు కార్తీక్ ఆర్యన్ తో చేస్తున్న సినిమా మీదున్నాయి. ఆషీకీ 3గా ప్రచారంలో ఉన్న ఈ రొమాంటిక్ లవ్ స్టోరీలో మంచి పాటలు, సైయారా స్థాయిలో రొమాన్స్, యూత్ ని ఆకట్టుకునే అంశాలు చాలా ఉన్నాయని వినికిడి. ఇది థియేటర్ రిలీజ్ అవుతుంది. దీంతో తనకు పెద్ద బ్రేక్ దక్కుతుందనే నమ్మకం శ్రీలీలలో ఉంది. కార్తీక్ ఆర్యన్ తో తన స్నేహం గురించి ముంబై మీడియాలో ఏవేవో ప్రచారాలు జరిగినా వాటిని పట్టించుకోకుండా ముందుకు వెళ్తోంది.




## హనుమాన్ హీరో కొత్త మూవీ.. రిలీజ్ డేట్ ఇదే

బాలనటుడిగా కెరీర్ మొదలుపెట్టి.. హీరోగా 'హనుమాన్'తో పాన్ ఇండియా గుర్తింపు తెచ్చుకున్న తేజా సజ్జా.. ఇప్పుడు 'మిరాయ్'తో రాబోతున్నాడు. ఇది సూపర్ హీరో తరహా సినిమానే. చాన్నాళ్లుగా వాయిదాలు పడుతూ వచ్చింది. ఫైనల్‌గా సెప్టెంబరు తొలివారం రిలీజ్ పెట్టుకున్నారు. ఇప్పుడు మరోసారి వాయిదా పడిందని చెబుతూ కొత్త రిలీజ్ డేట్ ప్రకటించారు. తేజా సజ్జా హీరోగా నటిస్తుండగా.. మంచు మనోజ్ విలన్‌గా చేస్తున్నాడు. రితికా నాయక్ హీరోయిన్. కార్తీక్ ఘట్టమనేని దర్శకుడు. పీపుల్స్ మీడియా సంస్థ భారీ బడ్జెట్‌తో నిర్మించింది. ఈ చిత్రాన్ని తొలుత సెప్టెంబరు 5న రిలీజ్ చేయాలనుకున్నారు. మరి ఏమైందో ఏమో గానీ వారం ఆలస్యంగా అంటే సెప్టెంబరు 12న థియేటర్లలో తీసుకురానున్నట్లు ఇప్పుడు కొత్త పోస్టర్ వదిలారు. అలానే ఈనెల 28న ట్రైలర్ రిలీజ్ చేస్తామని ప్రకటించారు. ఈ సినిమా విడుదలకు ముందే పీపుల్స్ మీడియా సంస్థలో తేజా సజ్జా మరో చిత్రానికి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. రీసెంట్‌గానే ఆ ప్రకటన కూడా వచ్చింది. అయితే అది 'జాంబీరెడ్డి' సీక్వెల్ అని సోషల్ మీడియాలో టాక్ నడుస్తోంది.

## కమర్షియల్ సినిమాల్లో వెయ్యి తప్పులున్నా పట్టించుకోరు

అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'పరదా'. ఈ సినిమాకు ప్రవీణ్ కాండ్రేగులా దర్శకత్వం వహించగా ఆగష్టు 22న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. అయితే ఈ సినిమాపై విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ విమర్శలపై తాజాగా స్పందించింది అనుపమ. 'పరదా' సినిమా విజయోత్సవ సభలో ఆమె మాట్లాడుతూ.. కమర్షియల్ సినిమాల్లో ఎన్ని తప్పులు ఉన్నా విమర్శకులతో పాటు ప్రేక్షకులు పెద్దగా పట్టించుకోరని, కానీ ప్రయోగాత్మక, నాయికా ప్రాధాన్యం ఉన్న చిత్రాలను తెరకెక్కిస్తే అందులో వెయ్యి తప్పులు వెతుకుతారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సినిమా పరంగానే కాకుండా వ్యక్తిగత జీవితంలో కూడా ఇలాంటి ధోరణులు కనిపిస్తుంటాయని తెలిపారు. కొత్తగా ఏదైనా ప్రయత్నిస్తే దానిని సగం మంది విమర్శిస్తుంటారని, అయితే తాము పడిన కష్టాన్ని గుర్తించి, ఇలాంటి కొత్త కథలను ప్రోత్సహించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల కూడా మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు మంచి కథలను ఆదరిస్తారనే నమ్మకంతోనే ఈ సినిమా తీశామని, కానీ కొందరు మంచి కంటెంట్‌ను విస్మరించి తప్పులు వెతకడంపైనే దృష్టి సారిస్తున్నారని అన్నారు. ముఖం కనిపించని పాత్రలో నటించేందుకు ఒప్పుకున్న అనుపమ ధైర్యం గొప్పదని, ఈ సినిమాతో ఆమెకు జాతీయ అవార్డు రావాలని ఆకాంక్షించారు.




Printed, Published, Owned by & Editor: MEDE SHANTHI KUMAR, Printed at SPOORTHI PRINTERS, Published From SPOORTHI PUBLICATIONS,
# : 7-8-94/2, Sri Nagar Colony, Panagal Road, Nalgonda, Telangana - 508001, # : F-7, Cherukuri Mini Towers, Road No.4, Jadges colony, Vanasthalipuram, Hyderabad-500070.
epaper.dharmaganta.com, www.dharmaganta.com, dharmagantasp@gmail.com, +919440994108, +919885826108, +919440828108